నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.

ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విశాఖపట్నం సంపుటి : 60 సంచిక : 45 • పేజీలు : 8 • శుక్రవారం 15 నవంబరు 2024 • వెల : రూ. 5.00 Published from : Vijayawada | Visakhapatnam | Srikakulam | Rajahmundry | Kurnool | Guntur | Ongole | Nellore Tirupati

- గడిచిన ఐదేళ్లలో 227 ఎంవోయూలు..
- అయినా పైసా పెట్టుబడి రాలేదు..
- ఐదేళ్లలో కరెంట్ ఛార్జీలు, పన్నులతో పరిశ్రమలకు దెబ్బ
- నియోజకవర్గానికో పారిశ్రామిక పార్క్ ఏర్పాటు చేస్తాం
- ఆర్థిక సంస్కరణలతో ఐటి విస్తరణకు పెద్దపీట
- మాకు ప్రతిపక్ష హోదా లేకుండా చేస్తామన్నారు..
- ప్రజలు వాళ్లకు ప్రతిపక్ష హోదా లేకుండా చేశారు..
- ప్రజాస్వామ్యంలో హోదాలను ఎవరూ శాసించలేరు..
- రఘురామను అప్పుడు రాష్ట్రానికి రానివ్వని వాళ్ల.. ఇప్పుడు సభకు రాలేని పరిస్థితి వచ్చింది..
- గతంలో అసెంబ్లీని కౌరవసభగా మార్చారు..

ప్రతిపక్ష హోదా ప్రజలే ఇవ్వాలి..

అసెంబ్లీ సమావేశాల్లో సిఎం చంద్రబాబు నాయుడు వెల్లడి

అమరావతి,నవంబరు 14 (ఆంధ్రపత్రిక): గడచిన ఐదేళ్లలో 227 ఎంవోయూలు జరిగినా రాష్ట్రానికి పైసా పెట్టుబడి రాలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గత ఐదేళ్లలో పన్నులు, కరెంటు ఛార్జీలు పెంచటం వల్ల పరిశ్రమలు మనుగడ సాధించలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. పరిశ్రమలకు ప్రోత్సాహకాలు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టారని గుర్తు చేశారు. శాసనసభ బడ్జెట్ సమావేశాల సందర్భంగా అసెంబ్లీలో మిగతా 7లో

ఝార్ఖండ్‌లో బిజెపిదే అధికారం

- ప్రజలు బిజెపి ప్రభుత్వాన్ని కోరకుంటున్నారు..
- నవంబర్ 23 రోజే సోరెన్ అండ్ కంపెనీకి వీడ్కోలు
- ఝార్ఖండ్‌లో మలివిడత ఎన్నికల ప్రచారం
- ఝార్ఖండ్‌లో చొరబాట్లకు హేమంత్ సర్కార్ ప్రోత్సాహం
- యువతకు నెలకు రూ.2వేలు నిరుద్యోగ భృతి
- సోరెన్ ఇంటికి వెళ్లడం ఖాయమన్న అమిత్ షా

రాంచీ,నవంబరు 14 : ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో హేమంత్ సోరెన్ సర్కారుకు ఓటమి తప్పదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఇక్కడ బిజెపి కూటమి గెలవడం ఖాయమని అన్నారు. ప్రజలు బిజెపి ప్రభుత్వాన్ని కోరకుంటున్నారని అన్నారు. ఎన్నికల మిగతా 7లో

ఢిల్లీని కమ్మేసిన పొగ

- రోడ్లపై వాహనాలు కనిపించని స్థితి
- ఉదయం 9 గంటలకూ కనిపించని సూర్యుడు

న్యూఢిల్లీ,నవంబరు 14 : దేశ రాజధానిలో పరిస్థితులు మరింత దారుణంగా మారాయి. వాయి కాలుష్యం వల్ల ఉదయం మిగతా 7లో

మోదీకి మరో అత్యున్నత పురస్కారం

న్యూఢిల్లీ,నవంబరు 14 : భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ మరో అరుదైన గౌరవం లభించింది. ప్రధాని మోదీకి కామన్వెల్త్ ఆఫ్ డొమినికా తమ దేశ అత్యున్నత జాతీయ అవార్డును ప్రకటించింది. ఈ మేరకు ఆ దేశ ప్రభుత్వం గురువారం ఓ ప్రకటన విడుదల చేసింది. కొవిడ్ సమయంలో డొమినికాకు భారత్ అందించిన సహకారాన్ని గుర్తిస్తూ ఈ పురస్కారాన్ని అందజేయనున్నట్లు మిగతా 7లో

మళ్లీ బాంబు బెదిరింపులు

- అప్రమత్తమైన పోలీసులు

ముంబై, నవంబరు 14 : ముంబైలోని ఛత్రపతి శివాజీ అంతర్జాతీయ విమానాశ్రయానికి బాంబు బెదిరింపులు వచ్చాయి. విమానాశ్రయాన్ని పేల్చేసేం దుకు కుట్ర జరుగుతోందంటూ మధ్యాహ్నం సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ కంట్రోల్ రూమ్‌కు ఫోన్ కాల్ వచ్చింది. అజర్‌బైజాన్‌కు వెళ్తున్న మిగతా 7లో

డిప్యూటీ స్పీకర్‌గా రఘురామ బాధ్యతలు

- రఘురామకు చంద్రబాబు,పవన్ అభినందనలు
- స్పీకర్ స్థానంలో కూర్చోబెట్టిన చంద్రబాబు,పవన్

అమరావతి,నవంబర్ 14 (ఆంధ్రపత్రిక): శాసన సభ డిప్యూటీ స్పీకర్‌గా ఎన్నికైన రఘురామ మకృష్ణరాజును స్పీకర్ అయ్యన్నపాత్రుడు, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పీకర్ స్థానంలో కూర్చోబెట్టారు. దీంతో ఆయన డిప్యూటీ స్పీకర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ మిగతా 7లో

విజయనగరం ఎమ్మెల్సీ ఉపఎన్నిక..

- విజయనగరం స్థానిక ఎమ్మెల్సీ ఉప ఎన్నిక రద్దు
- నోటిఫికేషన్‌ను రద్దు చేసిన కేంద్ర ఎన్నికల సంఘం
- ఈ మేరకు ఆదేశాలు జారీ చేసిన ఈసీ

విజయనగరం,నవంబరు 14 (ఆంధ్రపత్రిక): విజయనగరం జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉపఎన్నికకు జారీ చేసిన నోటిఫికేషన్‌ను కేంద్ర ఎన్నికల సంఘం రద్దు చేసింది. ఏపీ హైకోర్టు ఉత్తర్వుల మేరకు నోటిఫికేషన్‌ను మిగతా 7లో

7లో

జీడిమామిడికు చాలా విలువ

- జీడిమామిడి బోర్డు కోసం కృషి
- అసెంబ్లీలో వ్యవసాయమంత్రి అచ్చెన్న

నా తల్లిని తిట్టినోళ్లను వదిలేయాలా?

- వైసిపి,టిడిపి సభ్యుల మధ్య వాగ్వాదం
- వైసిపి నేతలను నిలదీసిన మంత్రి లోకేశ్

అమరావతి, నవంబరు 14 (ఆంధ్రపత్రిక): ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో గురువారం వైసీపీ, టీడీపీ సభ్యుల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ మిగతా 7లో

ప్రజలకు భద్రత ఏదీ?

- పోలీసుల ప్రాధాన్యతలు మారిపోయాయి..
- పెరుగుతున్న మహిళలపై అఘాయిత్యాలు,సైబర్ నేరాలు
- వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి



అమరావతి, నవంబర్ 14 (ఆంధ్రపత్రిక): ఏపీ పోలీసులు తమ వనరులను టీడీపీ రాజకీయ ఎజెండాకు మళ్లిస్తున్నారని మిగతా 7లో

విభజన హామీలను నెరవేర్చరా..?

- ఏపి విభజన చట్టం మేరకు సీట్లు పెంచాల్సిందే
- పదేళ్లయినా నేటికీ అమలు కాని నియోజకవర్గాల పెంపు



న్యూఢిల్లీ,నవంబరు 14 : ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014 ప్రకారం.. ఏపీ శాసనసభ స్థానాలను 175 నుంచి 225కు, తెలంగాణ అసెంబ్లీ స్థానాలను 119 నుంచి 153కు పెంచాల్సి ఉంది. ఈ మేరకు అప్పటి మిగతా 7లో

మీకూ,మాకూ తేడా లేదు..

- ప్రతిపక్షం కాకపోయినా 11 మంది ప్రజాపక్షం అనిపించుకోండి
- 38 శాతం ఓట్ షేర్ వచ్చినా అసెంబ్లీకి ఎందుకు వెళ్లడం లేదు
- వైఎస్ జగన్ వ్యాఖ్యలపై వైఎస్ షర్మిల ఫైర్

7లో

ఒరులేయని యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు

బతుకునిచ్చే శతకాలు

పద్యమయమైన 'శతకాలు' మన జీవితానికి మార్గదర్శకాలు,ఆరోగ్యకరమైన జీవనానికి దివ్య ఔషధాలు. నిన్నమొన్నటి వరకూ మన విద్యావిధానంలో భాగస్వామ్యాలు.అక్షరాస్యులే కాదు,నిరక్షరాస్యులు సైతం అలవోకగా అప్పజెప్పే అమృత వాక్ సమూహాలు.తెలుగువాడి బతుకులు శతకాలతో ముడిపడి ఉన్నయన్నది కాదనలేని నిజం.వేమన్న పద్యం రాని తెలుగువాడు లేడన్నది నిన్నటి వరకూ నిత్యసత్యం.అంతటి శతకాలను అటకెక్కించేశాం.'పెద్దబాలశిక్ష'ను పక్కకునెట్టేశాం. మళ్ళీ ఇవన్నీ మన బతుకుల్లో ప్రవేశిస్తే గతుకులు లేకుండా ముందుకు సాగుతాం, గెలుపుబావుటాలు ఎగురవేస్తాం.మన సాహిత్య ప్రయాణంలో,మన జీవన గమనంలో మణిమకుటమైన 'శతకాలను' తలచుకుందాం.'శతకం' అంటే వంద అనే అర్థం. మన పూర్వ మహాకవులు శతకాలు రాసి మన పద్యసరస్వతి మెడలో బంగారు పతకాలు వేసి అలంకరించారు.'శతకం' అంటే 'వంద' అన్నది యదార్థమే అయినప్పటికీ,వందకు మించిన పద్యాలతో శతకాలను సంచికలుగా తేవడం మన తెలుగు సాహిత్యంలో అంతర్భాగం.ఇదొక విశిష్ట సాహిత్య ప్రక్రియ.పద్యం చివర్లో 'మకుటం' వుండడమే శతకాల విశిష్టత.'మకుటం' అంటే కిరీటం. శతకపద్యంలో దీని స్థానం శిఖరాయమానం.పూర్వ మహాకవులే కాదు,ఇప్పటికీ ఎందరెందరో శతకాలు రాస్తూనే వున్నారు. తమ జీవితంలోని అనుభవాల నుంచి,అనుభూతుల నుంచి,తమ ఇష్టదైవాల గురించి, తమకు ప్రియమైన వ్యక్తుల గురించి,తమ భావోద్వేగాల నుంచి వందలకొద్దీ శతకాలు పుట్టిస్తున్నారు.'గురుపద్యవిద్య'కు ఆద్యుడు నన్నయ్యగా చెప్పుకుంటారు సాహితీ లోకంలో.అట్లే, శతకపద్యాలకు కూడా ఆయనే ఆద్యుడంటారు."బహువన పాదపాబ్ది... అనంతుడు మాకు ప్రసన్నుడయ్యడున్ " అనే పద్యాలు నన్నయ్యగారి భారతంలోని 'ఉదంకోపాఖ్యానం'లో వుంటాయి."అనంతుడు మాకు ప్రసన్నుడయ్యడున్" అనే మకుటంతో నాలుగు పద్యాలు ముగుస్తాయి.ఈ పద్యాలన్నీ వరుసగా వుంటాయి.అలా పద్యంలో 'మకుటం' పురుడుపోసుకుందని చెబుతారు.పద్యవిద్యకు,శతక పద్యాలకు ఎవరు ఆద్యులు?ఎవరు ఆదికవి? అనే అంశాలను, ఆ వివాదాలను పక్కనపెడితే,నన్నయ్య నుంచి నేటి వరకూ వందల సంవత్సరాల నుంచి శతకాలు బతుకుతూనే వున్నాయి,మనల్ని బతికిస్తూనే వున్నాయి.ఎన్నో శతక పద్యాలు వ్యాప్తిలో ఉన్నప్పటికీ, వేమన పద్యాలే మకుటాయమానంగా నిలుస్తున్నాయి.బద్దెన కూడా అంతే ప్రసిద్ధుడు. ఆయన రాసిన సుమతీ శతకాలు తెలుగువారికి సుపరిచయాలు.అలాగే,భర్తృహరి సుభాషితాలు సుప్రసిద్ధం.'సుభాషితాలు' అంటే మంచి వాక్కులు అని అర్థం. మంచి మాటలు అని తాత్పర్యం.ఇవన్నీ సంస్కృతంలో ఉంటాయి.వీటిని తెనిగించి మనకు అందించిన మహనీయులు ముగ్గురు.వారు ఏనుగు లక్ష్మణకవి,ఏలకూచి బాల సరస్వతి,పుష్పగిరి తిమ్మన.భక్త రామదాసు రాసిన దాశరథీ శతకం,మారన కవి రాసిన భాస్కర శతకం,ధూర్జటి మహాకవి రచించిన శ్రీకాళహస్తీశ్వర శతకం ,నృసింహకవి కలం నుంచి జాలువారిన శ్రీకృష్ణ శతకం,శేషప్పకవి రాసిన నరసింహ శతకం,కుమార శతకం,కాసుల పురుషోత్తమకవి విరచితమైన ఆంధ్ర నాయక శతకం... ఇలా ఎన్నెన్నో శతకాలను,శతకకారులను చెప్పుకోవచ్చు.అన్నీ మణిమాణిక్యాలే, జీవితాలను చక్కదిద్దే రసగుళికలే.ఒకప్పటి మన జీవన విధానంలో తల్లిదండ్రులు 'పెద్దబాలశిక్ష' చదివించేవారు,అందులోని శతక పద్యాలను వల్లెవేయించేవారు.ముఖ్యంగా పల్లెల్లో, చిన్న పట్టణాల్లో ఈ సంప్రదాయం ప్రముఖంగా ఉండేది.భారతభాగవత పద్యాలను వినిపించడం,రామాయణాది కథలను చెప్పడం పెద్ద అలవాటుగా వుండేది.పల్లెల్లో అరుగులపైన,చావళ్ళలో కూర్చొని రైతులు సైతం ఈ పద్యాలను చదివేవారు.వినికిడి జ్ఞానంతో నిరక్షరాస్యులు సైతం పద్యాలను గుర్తుపెట్టుకొని చదివేవారు,పిల్లలకు చెప్పేవారు.స్కూల్ లో ఒకటవ తరగతి చేరకముందే విద్యార్థులకు చాలా పద్యాలు నోటికి వచ్చేవి.అందరికీ అర్థమయ్యేలా అలతి అలతి పదాలతో అద్భుతమైన శతకాల ద్వారా లోకహితమైన సాహిత్య సృష్టి జరిగింది.సమాజంలోని దురాచారాలను,చాదస్తాలను,మూఢవిశ్వాసాలను మూకుమ్మడిగా ఖండిస్తూ జనానికి జ్ఞానబోధ జరిగింది.మానవనైజంలోని విభిన్న రూపాల ఆవిష్కరణ జరిగి,తద్వారా మేలుకొల్పు కలిగింది.సద్భక్తి భావనలు కలిగి,తల్లిదండ్రులు,గురువులు,పెద్దల యెడ మనుషులకు గౌరవ మర్యాదలు పెరిగాయి. నీతులు,లోకరీతులు తెలిశాయి.ఉదాహరణగా కొన్ని పద్యాలు చూద్దాం.ఉప్పు కప్పురంబు నొక్క పోలికనుండు /చూడ చూడ రుచుల జాడ వేరు /పురుషులందు పుణ్య పురుషులు వేరయా /విశ్వదాభిరామ వినుర వేమ –(వేమన)తాత్పర్యం : చూడడానికి ఉప్పు, కర్పూరం ఒకేలా కనిపిస్తాయి. కానీ వాటి రుచులు వేరు.అట్లే, మనుషులంతా ఒకే రకంగా వున్నా,అందులో పుణ్యపురుషులు అంటే గొప్పవారు వేరు.అడిగిన జీతం బియ్యని /మిడిమేలపు దొరను కొల్చి మిడుగుట కంటెన్ /వడిగల యెద్దుల కట్టుక /మడి దున్నుక బ్రతకవచ్చు మహిలో సుమతీ – (బద్దెన) తాత్పర్యం:మంచి జీతం ఇవ్వని యజమానిని నమ్ముకొని కష్టాలు పడేకంటే మంచి ఎద్దులను నమ్ముకొని పొలం దున్నుకుంటూ, సొంతంగా వ్యవసాయం చేసుకుంటూ హాయిగా బతుకవచ్చు.ఇలా ఎన్నో పద్యాలను తలచుకోవచ్చు.వ్యక్తిత్వ వికాసం జరగాలంటే శతక పద్యాలు చదువుకోవాలి.వాటి సారాన్ని అర్థం చేసుకొని ఆచరిస్తే మన జీవితాలకు తిరుగే ఉండదు.శతక పద్యాలు కేవలం పిల్లలను ఉద్దేశించి రాసినవి కావు. అన్ని వయసులవారికి,అన్ని రంగాలవారికి, అన్ని స్థాయిలవారికి, అన్ని ప్రాంతాలవారికి సంబంధించినవి.తల్లిదండ్రుల్లో మార్పు రావాలి.పిల్లల్లో మార్పు తేవాలి. విద్యావిధానంలోనూ సంస్కరణలు జరగాలి.శతకాలను బతికించుకుంటే అవి మనల్ని బతికిస్తాయి.

భిన్నత్వంలో ఏకత్వం చూపాలి

నికులం కోలమ్‌ను తీసివేయండి! అని సుప్రీమ్ కోర్టు తీర్పు ఒకవైపు,కులగణన ప్రచారంతో విపక్షం, కులాల పేరిట విడిపోతే పడిపోతాం ...కలయికే దేశానికి బలం అంటున్న అధికార పక్షం. సమాజపటంపై నికులం అన్న అంశపై ఇటువంటి వైరుధ్య చిత్రపటం స్పష్టంగా కనిపించడం ఇదే మొదటిసారి. నిజానికి భారతదేశ చరిత్రలో కులం అన్న పదాన్ని రిజిష్టర్లనుంచి తొలగించాలన్న తీర్పు చారిత్రకం. అది కేవలం జైళ్లలోనే కావొచ్చు. కానీ ఇది శుభపరిణామం. అక్టో బర్ 3 2024న ప్రధాన న్యాయమూర్తి డి.వై. చంద్రచూడ్, జస్టిస్ జె.బి, పార్దీవాలా, జస్టిస్ మనోజ్మిశ్రాల లతో కూడా బెంచ్ నిఇక నుంచి జైళ్ల రిజిష్టర్లలో కుల వివరం అ నే కోలమ్ ను తొలగించాల్సిందిగా సంచలన తీర్పునిచ్చారు. అంతే కాదు ఈ తీర్పును మూడు నెలల్లో అమలు చేసి తమకు నివేదించాలని ఆయా రాష్ట్రప్రభుత్వాలకు ఉత్తర్వులిచ్చారు. ఉత్తర ప్రదేశ్, పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, కేరళ, మహారాష్ట్ర, కర్నాటక, హిమాచల్ ప్రదేశ్ మొదలగు రాష్ట్రాలకు సుప్రీమ్ కోర్టు ఆదేశాలు జారీచేసింది.నిసమాజంలో వ్యక్తి హుందాగా జీవించడమనేది రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు దానికి భంగం కలిగించేలా ఎవరు వ్యవహరించినా వారు శిక్షార్హులే. దానికోసమే హ్యూమన్ రైట్స్ సంస్థ, కొన్ని ఎన్జివో లు పనిచేస్తుంటాయి. ఎన్ని పనిచేసినా, కలియుగంలో కూడా ఎన్నో అంకాలు దాటి డిజిటల్ అంకంలోకి వచ్చినా ఃకులంః దాని ప్రభావం చూపుతూనే ఉన్నది. కులం పేరు చెప్పగానే ఒక మనిషిని చూసే చూపులో, భావనలో ఒక మనిషిలో మార్పొస్తున్నదంటే! మనిషిలో మానవత్వం ఎంత పర్సంటేజీ ఉన్నదో అవగతమవుతున్నది. జైలు అంటే శిక్షాలయం కాదు. శిక్షణాలయం. ఖైదీలో పరివర్తన తెచ్చే ఆలయం. శిక్ష యొక్క ముఖ్య ఉద్దేశం అదే. అందుకు విరుద్ధంగా జైళ్లలో వ్యవహారం నడుస్తుండడం విచారకరం. దీనికి ముగింపు పలికే దిశగా



సుప్రీం కోర్టు ప్రత్యేక ధర్మాసం తీర్పునివ్వడం హర్షణీయం. ఇదే సమయంలో కులగణన అంశాన్ని ప్రధాన మంత్రంగా ఎన్నికల్లో కాంగ్రెస్పార్టీ ప్రచారం చేస్తుండడం చూస్తున్నాం. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో కులగణన ప్రారంభమయినది కూడా. వాస్తవంగా చూసుకుంటే ప్రతిఎన్నికలలోనూ కులాల ఆధారంగానే రాజకీయం నడుస్తూంటుంది.ఫలానా కులం వారి ఓట్లు ఇదే ఎన్నికల వేళ ప్రధానమైన అంశం. అంటే అనధికారికంగా కుల వివరాలు అన్ని పార్టీలదగ్గరా ఉన్నాయి. మళ్లీ ప్రత్యేకంగా కులగణన ఎందుకు? ఏమిటి? కులగణన అంటే వారి నిఘంటువు ప్రకారం అర్థమేమిటి? దేశంలో మూడువేలకు (3000) పైగా కులాలు, సుమారు 25వేల ఉపకులాలు ఉన్నట్లు దేశ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఎక్కువ సమయం పాలించినది కాంగ్రెస్ పార్టీయే. అప్పుడు చేయని కులగణన ఇప్పుడెందుకు? విపక్షంలో ఉండీ దేశభద్రతకు ముప్పున్న వారితో చెలిమిచేస్తూ సమాజానికి ఏమి సందేశం ఇవ్వదలిచారు?కులగణన పేరిట దేశాన్ని ముక్కలు చేయాలనుకుంటున్నారు. కులాల మధ్య చిచ్చుపెట్టి దేశంలో కారుచిచ్చు రేపాలనుకుంటున్నారు. సమాజంలో అశాంతి నెలకొనేలా చేసి దేశభద్రతకు ముప్పువాటిల్లే విధంగా ప్రణాళికలు రచిస్తున్నారుc అని ప్రధాని మోదీ బాహాటంగానే విమర్శిస్తున్నారు. నిదేశప్రయోజనం కోసం భిన్నత్వం లో ఏకత్వం చూపాలి. కులాల పేరిట, మతాల పేరిట విభజించి పాలించే వారి మాయలో పడొద్దు, తస్మాత్ జాగ్రత్త! అని హెచ్చరిస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో విమర్శల్లా ఈ హెచ్చరికలను పరిగణించరాదని, ఇటీవల మతాల పేరిట, వాదాల పేరిట ప్రత్యేక దేశం కావాలని వినిపించిన నినాదాలు స్పష్టం చేస్తున్నాయి. ఎన్నికల సమయం లో జమ్మూ కశ్మీర్లో ఉగ్రవాదుల దాడులు, మణిపూర్లో మళ్లీ చెలరేగిన కల్లోలం ఇవన్నీ ప్రజల్ని ఆలోచింపజేస్తున్నాయి.సమాజంలో కులవివక్ష ఉండరాదని స్వాతంత్ర్యానికి ముందూ తరువాత కూడా రాజ్యాంగం సూచించింది. అయినా అది సమాజంలో ఇప్పటికీ ప్రభావం చూపుతూనే ఉన్నది. కుల వివక్షతో వ్యక్తిని హీనంగా చూసినా, కించపరిచినా ఆర్టికల్ 14 ఉల్లంఘన క్రిందకే వస్తుంది. అటువంటిది జైళ్లలో కులాన్ని బట్టి వేరుగదులు, పనులుకూడా చేయిస్తున్నారంటే మనం ఎక్కడున్నామో అర్థమవుతున్నది. ఏది ఏమైనా దేశంలో కుల సంస్కరణ, అదీ అత్యున్నత న్యాయస్థానం చేతులమీదుగా జైళ్లనుంచే ప్రారంభం కావడం కీలకమైన అంశం. ఈ సంస్కరణ అన్నిరంగాలకు విస్తరించాలని ఆశిద్దాం.

నట్టి శ్రీనివాస్‌రావు

పేదరికం "కౌగిట్లో" ప్రపంచ బాలలు

"నేటి బాలలే రేపటి పౌరులు"బాలలు జాతీయ సంపద భవిష్యత్తుమానవ వనరులు.వారి శ్రేయస్సు దేశాభివృద్ధికి మూలం అందుకే "నేటి బాలలే రేపటి పౌరులు "అన్నారు పెద్దలు .బాలల సంక్షేమం అభివృద్ధి పైపెట్టుబడి దేశాభివృద్ధికి సూచిక. బాల్యాన్ని ఆనందంగా అనుభవించడం ప్రతిబిడ్డ జన్మ హక్కుల. సమాజంలో మంచి పౌరులుగా ఎధుగాలంటె బాల్యదశ కీలకమైంది.పిల్లల మనసులు చాలా సున్నితమైనవిబాల్యదశలో వారు ఎదురుకున్న ఇబ్బందులు కష్టాలువారి భవిష్యత్తు జీవితంపై తీవ్ర ప్రభావం చూపుతాయని మానసిక శాస్త్రవేత్తలు తమ అధ్యయనాల్లో పేర్కొన్నారు .ఇంటిలో బడిలో అహల్లాదకరమైన వాతావరణంలో పిల్లలు పెరగడానికి కావలసిన పరిస్థితులు కలిపించి వనరులు సమకూర్చవలసిన బాధ్యత ప్రభుత్వాల మీద సమాజం మీద వుంటుంది.బాలలు బి కరోనా ప్రభావంకరోనా మహమ్మారి విజృంభణ వల్ల ,ప్రపంచ ఆర్థిక 'వ్యవస్థ విద్యా వ్యవస్థ తీవ్ర ప్రభావానికి గురైంది.మూతబడిన స్కూల్స్ ఊడిన ఉద్యోగాలు' స్తంభించిన ప్రజాజీవనం' మూతబడిన పరిశ్రమలు 'పెరిగిన నిరుద్యోగం' తగ్గిన ఆదాయం పిల్లల జీవితాలను ప్రభావితం చేసింది.ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది బాలలు మధ్య తరగతి పేద వర్గాలకు చెందిన బాలలు కనీస సౌకర్యాలు లేక ప్రాథమిక అవసరాలు తీర్చుకోలేని కటిన దారిద్ర్యం లోకి నెట్టివేయ బడ్డారనీ ఇటీవల "యూనిసెఫ్" నివేదిక పేర్కొంది.యూనిసెఫ్ నివేదిక బి బాలల స్థితి"యూనిసెఫ్ "అధ్యయనం ప్రకారం కోవిడ్ కారణాన అభివృధి చెందిన అభివృధి చెందుతున్న దేశాల్లో బాలలకు కావలసిన విద్యా 'వైద్య ఆరోగ్య' గృహ వసతి 'పోషకాహారం పారిశుద్ధ్యం' తాగు నీరు అందుబాటులో లేని బాలల సంఖ్య 125 కోట్లు వుండగ వీరికి అదనంగ మరో15 కోట్ల మంది చేరారని ఈ పరిస్థితులు పేదరికం పెరగడానికి దారితీసింది. "ప్రపంచ బాంక్ యూనిసెఫ్ "నివేదిక ప్రకారం భారత దేశంలో 30 శాతం పైగా కఠిన పేదరికంలో బాలలు వున్నారని తేలింది. ప్రపంచ వ్యాప్తంగా జరిగిన గణనీయమైన అభివృధి వల్ల పేదరికం తగ్గినప్పటికీ దారిద్ర్యరేఖకు దిగువన జీవిస్తున్న కుటుంబాలలో బాలలు పేదరికాన్ని అనుభవిస్తుండం శోచనీయం. ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం ప్రపంచ దేశాలలో 1981 సం""లో వున్న పేదలు 2010సం" నాటికి పేదలుగానే వున్నారని తేలింది. పేదరికములో జీవిస్తున్న బాలల సంఖ్య మారలేదని "ప్రపంచ బ్యాంకు అధ్యక్షులు జిమ్ యాంగ్ కింగ్" అన్నారు. పేదరికం నిరుద్యోగం బాలకార్మికల సంఖ్యపెరగడానికి దోహదపడిందని ప్రపంచ బ్యాంకు "ఆర్థిక.వేత్త కౌశిక్ బసు "పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా పరిశీలిస్తే 30 శాతం పైగా అత్యంత పేదరికంలో నివసించే బాలలు భారత దేశములో ఉండడం గమనార్హం. "ఎండింగ్ ఎక్స్ట్రీమ్ పావర్టీ ఫోకస్ ఆన్ చిల్డ్రన్ "నివేదిక ప్రకారం పేదరికంలో నివసించే పెద్దల కంటే బాలలు రెండు రెట్లు ఎక్కువ వుండే అవకాశం ఉందని తేలింది. జనాభాలో 3.వ వంతు ఉన్న బాలల్లో అందులో సగం మంది పేదరికంలో వున్నట్లు పలు అధ్యయనాలు తెలుపుతున్నాయి.2013 నాటికి అభివృధి చెందుతున్న దేశాలలో తలసరి ఆదాయం1.90 డాలర్లు సంపాదిస్తున్న కుటుంబాలలో19.5 శాతం బాలలు పేదరికంలో వున్నట్లు తేలింది.7 దశబ్దాల స్వాతంత్ర భారత్ సాధించిన అభివృధి పథకాల ఫలితాలుభారత దేశములో గ్రామీణ ప్రాంతాలలో ఎస్సీ 'ఎస్టీ 'పేద బడుగు బలహీన వర్గాలకు అందక పోవటం వల్ల ఈ వర్గాల్లో 80.శాతం బాలలు పేదరికాన్ని అనుభవిస్తున్నారు. అభివృధి చెందిన దేశాలలో 5 యేళ్ల లోపు బాలల్లో ప్రతి ఐదుగురిలో ఒకరు అత్యంత పేదరిక కుటుంబాలలో నివసిస్తున్నారు.కరోనా మహమ్మారిపేద 'మధ్య 'అల్ప 'ఆదాయ దేశాల మీద ఎక్కువ ప్రభావం చూయించింది. ప్రపంచ దేశాలతో పాటు బాలల జనాభా ఎక్కువ ఉన్న దేశాలలో వర్ధమాన దేశాలు భారత దేశం బాలల అభివృధి సంక్షేమ పట్ల ప్రతేక శ్రద్ధ పెట్టాలి. కరోనా బి బాలల భద్రత. ప్రపంచ వ్యాప్తంగా కరోనా మహమ్మారి విసిరిన పంజాకు సామాజిక' ఆర్థిక' విద్య 'వైద్య రంగాలు కుదేలైనాయి. పరిశ్రమలు మూతపడ్డాయి ఉద్యోగం లేక అనేక కుటుంబాల ఆదాయాలు తగ్గాయి.ఈ ప్రభావం బాలల మీద పడింది. విద్య' వైద్య 'ఆరోగ్య సౌకర్యాలు ప్రాథమిక అవసరాలు తీర్చుకోలేని స్థితిలో బాలలు కూరుకు పోవటంవల్ల వారి శారీరక మానసిక వికాసం కుంటుపడింది.కొరనా వల్ల బాలల్లో లింగపరమైనఅసమానతలు :విద్యా పరమైన అంతరాలు పెరిగాయి.బాలల జీవనం పై కరోనా మహమ్మారి ప్రభావంపై ఇటీవల" సేవ్ ది చిల్డ్రన్"అనే సంస్థ ప్రతేక అధ్యయనాలు చేసింది కోరనా వల్ల 93 శాతం కుటుంభాలు సగానికి పైగాఆదాయం కోల్పోవడంతో ఆరోగ్య సేవలు పొందలేదని 62 శాతం కుటుంబాలు బాలలకు పౌష్టికాహారం అందించలేక పోయాయని.37.శాతం పేద కుటుంబాల బాలలు చదువు కోవడానికి అభ్యసన పరికరాలను కొనలేక పోయారని సర్వేలో తేలింది.కరోనా "లాకడౌన్ 'వల్ల స్కూల్స్ మూతబడ్డాయి. ఆన్లైన్ భోధన వల్ల టీచర్స్ పర్యవేక్షణ లేకపోవడం వల్ల ప్రతి 10 మంది లో ,8 మంది బాలలు ఏమి నేర్చుకోలేదని గృహ హింస పెరిగిందని 'బాలికల పై ఇంటి పని పిల్లల సంరక్షణ భారం ఒత్తిడి పెరిగి మానసిక ఆరోగ్యం దెబ్బతిని ప్రతికూల భావనలు పెరిగాయని సర్వే పేర్కొంది. విద్యా రంగములో అత్యవసర పరిస్థితిని పాటించడం వల్ల ఈ సంవత్సరం దాదాపు కోటి మంది పిల్లలు స్కూల్స్ కు తిరిగి రాక పోవచ్చును అన్న అంచనాలు విద్యావేత్తల్లోతీవ్ర ఆందోళన కలిగిస్తుంది. ప్రపంచ బ్యాంక్ అంచనాల ప్రకారం భారత దేశములో కరోనా మహమ్మారి ప్రభావం వల్ల1.2 కోట్ల మంది దారిద్ర్య రేఖకు దిగువన చేరే అవకాశం వుందనీ పేర్కోవడం బాలల భద్రత కు పెను సవాలు గా పరిణమించింది ప్రభుత్వాలు బి బాలల అభివృధిబాలల సర్వతోముఖ అభివృధికొరకు ప్రభుత్వాలు సమగ్రమైన కార్యాచరణ ప్రణాళికలను అమలు చెయ్యాలి.బాలల కనీస అవసరాలు తీర్చి వారి వికాసానికి కృషి చేయడం ప్రభుత్వాల బాధ్యత ఐక్యరాజ్య సమితి బాలల హక్కుల రక్షణ కోసం 1989 నాటి అంతర్జాతీయ ఒడంబికను ప్రపంచ దేశాలు క్షేతరస్థాయిలో పటిష్టంగా అమలు చెయ్యాలిస్త్రీ శిశు సంక్షేమానికి ప్రాధాన్యత కేంద్ర రాష్ట్ర స్థానిక ప్రభుత్వాలు గర్భిణీ స్త్రీల ఆరోగ్య సంరక్షణ మతా శిశు సంక్షేమ పథకాలు 'ఇమ్మునైజెషన్ పరిశుభ్రమైన నీరు పౌష్టికాహార పంపిణీ 'ప్రాథమిక. వసతులు ఏర్పాటు చెయ్యాలి.

నేదునూరి కనకయ్య

కార్తీక పౌర్ణమి

కార్తీకమాసములో చేసిన పుణ్యకార్యక్రమాలు శ్రీఘ్రఫలితాలను అందిస్తాయి. ఈమాసములో మధ్యరోజ్కైన పౌర్ణమి అత్యంత శుభప్రదమైనది. శివకేశవులకు ప్రీతికరమైన మాసం కాబట్టి ఈ మాసంలో చేసే పూజలు వారిరువురి అనుగ్రహం కలిగిస్తాయని పురాణాలు చెబుతున్నాయి. కార్తీకమాసం నెలరోజులు చేసే పూజలన్నింటి కంటే కార్తీకపౌర్ణమి నాడు చేసే పూజకు ఫలితము అధికముగా వుంటుంది. కార్తీక పౌర్ణమి నాడు చేసే పౌర్ణమి వ్రతము సౌభాగ్యమునిచ్చు అరుదైన పర్వదినంగా పేర్కొనవచ్చును. అటువంటి కార్తీక పౌర్ణమి విశేషాలను తెలుసు కుందాము.ఈ కార్తీ పౌర్ణమి రోజున స్త్రీలు సూర్యోదయానికి పూర్వమే పూజావిధిని పూర్తి చేయవలసి వుంటుంది. మన సాంప్రద్రాయము ప్రకారము ఈరోజు ఉదయమే పుణ్యస్త్రీలు మంగళ స్నానం ఆచరించి శుచియైన వస్త్రము ధరించి ఇంటి ముంగిట రంగవల్లు దిద్ది, పార్వతీపరమేశ్వరులకు ఆహ్వానం పలుకుతూ ఇల్లంతా అలంకరించాలి. సూర్యోదయానికి పూర్వమే తులసికోట వద్ద తనవంతుగా 365 వత్తులు, భర్తవంతుగా మరొక 365 వత్తులు వెరసి 730 వత్తులతో దీపాలను ఆవునేతితోగాని, కొబ్బరినూనెతోగాని, నువ్వులనూనెతో గాని తడిపి వెలిగించాలి. అంతేకాకుండా బియ్యపిండితో చేసిని దీపాలను, ఉసిరికాయ దీపాలను కూడా సమర్పించాలి. అన్నింటి కన్నా ఆవునేయి శ్రేష్టము. "దీపం జ్యోతి పరబ్రహ్మ, దీపం జ్యోతి జనార్ధన, దీపో హరతుమే పాపం, దీపం జ్యోతి నమోస్తుతే" అంటూ నమస్కారం చేయాలి. అటు పిమ్మట శివాలయమునకు వెళ్ళి గుమ్మడి, కంద దుంప, తాంబూలాదుతో బ్రాహ్మణులకు దానమిచ్చి, నమస్కరించి వారి ఆశీర్వాదాన్ని పొందాలి. అరటి దొన్నెలో దీపాలను వెలిగించి పవిత్ర నదులలో, కాలువలో వదులుతారు. నదీమతల్లికి పసుపు కుంకు మను సమర్పిస్తారు. ఈ దృశ్యం అత్యంత మనోహరంగా, కనుల కింపువుగా వుంటుంది. దీనివల్ల నదీమతల్లి సంతసించి సకల సంపదలు ప్రసాదిస్తుందని, సంపూర్ణ సౌభాగ్యాన్ని ప్రసాదిస్తుందని నమ్మకం. ఈ దినమంతా ఉపవసించి, సంధ్యాసమయములో యధావిధిగా తిరిగి స్నానాదులు గావించి, చంద్రునికి భక్తితో కుటుంబ సౌఖ్యం, సౌభాగ్యం, ఐశ్వర్యం కోరుకుంటూ దీపాలు సమర్పించి వేడుకోవాలి. "కల్యాణప్రదమైన ఓ సంధ్యాజ్యోతీ మాకు ఆరోగ్యం, ధనం, సంపద, శుభం అనేవి కలిగించి, మాయొక్క బాహ్యాంతర శత్రు వినా

శనం కలిగించమని నమస్కరిస్తున్నాను" అని దీపాలతో అంజలి ఘటించి నమస్కారం చేయాలి. పార్వతీ పరమే శ్వరులను, లక్ష్మీనారాయణులను ధనం, సౌభాగ్యం, ఆరోగ్యం, యశస్సు నిమ్మని ప్రార్థించాలి. ఆవునేతితోను, మంచి నువ్వు నూనెతోను వెలిగించే దీపాలు వాతావరణంలోని కాలుష్యాని హరించి, ఆహ్లాదకరంగా మారుస్తుంది. దీనివలన చక్కని ఆరోగ్యం సమకూరుతుంది. రాత్రి వేళ చలిమిడిని చంద్రునికి సమర్పించి స్వీకరిస్తారు. వైద్యపరంగా కూడా ఇది అనేక గర్భాశయ సమస్యలను పోగొట్టుతుందని చెబుతారు. ఈరోజు శివాలయంలో ఈశ్వరునికి నవరసాలతో, పంచామృతాలతో మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, ఏకాదశ రుద్రాభిషేకాలు నిర్వహిస్తారు. తదనంతరం లక్షపత్రి పూజు, లక్ష కుంకు మార్చ లను నిర్వహిస్తారు. ధాత్రీపూజను కూడా చేస్తారు. తులసి మొక్కకి, ఉసిరి చెట్టుకి వివాహం చేసినట్లయితే లక్ష్మీనారా యణుల ఆశీర్వచనం లభిస్తుంది. ఉసిరి చెట్టు లభ్యం కాక పోతే కనీసం ఉసిరి కొమ్మనైనా తులసి కోటలో వుంచి పూజిస్తే మంచిది. ఈ రోజు సాయంత్రము సంధ్యాసమయంలో శివాల యంలో జ్వాలాతోరణం నిర్వహిస్తారు. ఎండు గడ్డితో తాడును తయారుచేసి ఆలయం ముంగిట తోరణంగా అమర్చి దానిని ఆవునేతి దీపంతో వెలిగిస్తారు. పార్వతీపరమేశ్వరులను పల్లకీలోనుంచి ఈ తోరణం నుండి మూడుసార్లు ఊరేగిస్తారు. ఆ పల్లకీని అనుసరించి భక్తులందరూ ముక్తకంఠంతో శివనామ జపం చేస్తూ ప్రదక్షిణలు చేస్తారు. అనేక జన్మలనుండి చేసిన పాపాన్నీ పటాపంచలయి, ఆనందము కలుగుతుందని శాస్త్రవ చనం.కార్తీక పూర్ణిమ నాడు శంకరుడు త్రిపురాసురుణ్ణి వధిం చిన రోజు. అందువలన ఈరోజును త్రిపుర పూర్ణిమ అనికూడా పిలుస్తారు. కార్తీకపూరాణం ప్రకారం ఈరోజు దీపదానం, సాలగ్రామదానం చేయాలి. పేదలకు తమకు తగినంత దాన ధర్మాలు చేయాలి. ఇవి కోటిరెట్లు ఫలితాన్నిస్తాయని నమ్మిక. అగ్నితత్వాత్మకమైన కృత్తికా నక్షత్రంలో చంద్రుడు సంచరించే ఈ పౌర్ణమి రోజు అరుణాచల క్షేత్రములో అఖండ జ్యోతి వెలిగిస్తారు. ప్రాముఖ్యత గలిగిన ఈ జ్యోతి దర్శనానికి అనేక రాష్ట్రాలనుండి భక్తులు వస్తారు. అత్యంత ఫలప్రదమైన ఈ కార్తీ క పౌర్ణమిని భక్తి శ్రద్ధలతో ఆచరించి మన సంప్రదాయ విధి విధానాలను ముందు తరాలకు పదిలపరచి లోకక్షేమానికి కృషి చేద్దాం. మన హిందూ పండుగలలో, ఉత్సవాలలో ఆధ్యాత్మిక తత్వంతో పాటు లోక కల్యాణము, ప్రకృతి పరిరక్షణ వంటి ఫ్లిన విషయాలు కూడా దాగివుంటాయి.

డా. దేవులపల్లి పద్మజ

నారా లోకేష్ తో భేటీ

అనకాపల్లి నవంబర్ 14 (ఆంధ్రపత్రిక): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా, ఐటీ, శాఖ మంత్రి నారా లోకేష్ ను వారి ఛాంబర్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర వెల్ఫేర్, డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర మర్యాద పూర్వకంగా కలిశారు. తనను గవర కార్పొరేషన్ చైర్మన్ గా నియమించినందుకు ధన్యవాదములు తెలియజేశారు. అనంతరం నారా లోకేష్ మళ్ళ సురేంద్ర ను అభినందించారు.

అయ్యన్న స్కూల్ లో ఘనంగా బాలల దినోత్సవం

కె.కోటపాడు,నవంబర్14(ఆంధ్రపత్రిక): స్థానిక అయ్యన్న ఇంగ్లీష్ మీడియం స్కూల్లో "బాలల దినోత్సవం" ను గురువారం ఘనంగా నిర్వహి ంచారు. భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయం తిని పురస్కరించుకొని ఆయనచిత్రపటానికి విద్యాసంస్థల డైరెక్టర్ నూర్జ హాన్ ఆధ్వర్యంలో బాల, బాలికలు, ఉపాధ్యాయులు పూలమాల వేసి ఘనం గా నివాళులు అర్పించారు. అనంతరం చిన్నారులకు నూర్జహాన్ శుభాకాం క్షలు తెలిపారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని సృజనాత్మకతతో కూ డిన విద్యా, విజ్ఞానదాయకమైన చిన్నారుల ప్రదర్శనలు చిల్డ్రన్స్ డే సెల బ్రేషన్స్ కు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి ఆలోచింపచేసాయి. పలురకాల పం డ్లు, కాయ కూరల నమూనాల ప్రదర్శనలతో పాటు సామాజిక మాధ్యమాల (సోషల్ మీడియా) చిహ్నాలులను కూడా చిన్నారులు ప్రదర్శించారు. అలాగే మహనీ యుల వేశాధారణలు విశేషంగా ఆకట్టుకున్నాయి. చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ అలరించాయి. వివిధ నమూనాలను ప్రద ర్శించిన చిన్నారులను అయ్యన్న విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఖాశీం ప్రశం సించారు. శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు సుమతి, పద్మిని, జ్యోతి, శ్రావణి, శిరీష, సరోజ, స్వాతి, మున్నీ పాల్గొన్నారు.

అధికార్లకు సమ్మెనోటీసులు అందచేసిన "108" ఉద్యోగులు

కె.కోటపాడు,నవంబర్14 (ఆంధ్రపత్రిక): 108-ఉద్యోగుల సమస్యలు తీర్చాలని రాష్ట్ర కమిటీ ఈనెల 11వ తేదీన అరబిందో నిర్వహణ సంస్థ, ప్రభుత్వంనకు, లేబర్ కమిషనర్ కు విజయవాడలో సమ్మె నోటీసులు అందిఇంచిన నేపథ్యంలో స్థానిక "108" ఉద్యోగులు కూడా ఇక్కడి తహసీల్దార్ పి.భాగ్యవతికి, ఎంపీడీఓ కార్యాలయం ఎ.ఒ.అప్పలరాజుకు సమ్మె నోటీసులు అందచేశారు.ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ మాస మస్యలు తీర్చని పక్షంలో ఈ నెల25వ తేదీ తరువాత ప్రత్యక్ష సమ్మె లోకి దిగుతామని తెలిపారు.108ను ప్రభుత్వమే నేరుగా నిర్వహించాలని, వేతన స్లాబ్స్ ని అప్డేట్ చేసి వేతనాలు పెంచాలని, గత నాలుగేళ్లుగా వేతన స్లాబ్స్ అప్డేట్ చేయలేదన్నారు.ప్రతీ ఏటా ఇవ్వవలసిన ఇంక్రిమెంట్స్, వాటి ఏరియర్స్, ఇ.ఎల్.సొమ్ము, అరబిందో గత నాలుగేళ్లుగా ఇవ్వలేదని, వాటిని వెంటనే ఇవ్వాలని కోరారు.ప్రస్తుత12గంటల పనివిధానం రద్దుచేసి 8గంటల పనివిధానం అమలు చేయాలని కోరారు. అంతర జిల్లా ట్రాన్స్ఫర్ లు, మృతి చెందినఎంప్లాయీస్ కు రూ.20 లక్షల బీమా కల్పించాలని కోరారు. ఉద్యోగులకు చెందిన పీఎఫ్ అమౌంట్, యాజమాన్య వాటాకూడా ఉద్యోగులు దగ్గర నుండి కట్ చేస్తున్నారని, దానిని యాజమాన్యం నుండే వసూలు చేయాలన్నారు.టీడీపీ పాలనలో గవర్నమెంట్ జి.ఒ.ఎం.ఎస్. నెంబర్ 49 ద్వారా నెలనెలా రూ.4,000లు ఇచ్చేవారని, దానిని గత ప్రభుత్వం రద్దుచేసిందని, దానిని ఈ ప్రభుత్వం పునరుద్ధరించి నెలనెలా రూ. 8,000లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.తెలంగాణ ప్రభుత్వంలా ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలలో వెయిటేజ్ ఇవ్వాలని 108 ఉద్యోగుల సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి వర్రి శ్రీరామమూర్తి,పైలట్లు బండారు నరసింహమూర్తి, కిల్లి సోమునాయుడు, రావిపల్లి అవతారం కోరారు.

విద్యార్థులకు నోట్ బుక్స్,పెన్స్ పంపిణీ చేసిన జనసేనపార్టీ



కె.కోటపాడు,నవంబర్14(ఆంధ్రపత్రిక): భారత తొలి ప్రధాన మంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా గురువారం బాలల దినోత్సవంను పురస్కరించుకొని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గ్రామ జనసేన పార్టీ తరపున ఉచితంగా నోట్స్ బుక్స్,పెన్స్ ను పంపిణీ చేశారు. హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు పద్మావతి సమక్షంలో సుమారు 300మంది విద్యార్థులకు మండల జనసేన పార్టీ నాయకుడు గోపి నాగేశ్వరరావు (ఎస్.వి.అర్.షాపింగ్ మాల్)తదితరుల బుక్స్, పెన్స్ ను అందచేశారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు సూరిశెట్టి ఉమామహేశ్వరరావు, జి.రాజేష్ (సెల్ శ్రీ పాయింట్),బొడ్డు శ్రీను, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనం ద్వారా బంగారు భవిష్యత్తు

లైబ్రరీలకు, పుస్తకాలకు దగ్గరవ్వాలని యువతకు పిలుపు

57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభంలో కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

విశాఖపట్టణం, నవంబర్ 14 (ఆంధ్రపత్రిక): పుస్తక పఠనం ద్వారా అజ్ఞానం తొలగి పోతుందని, పేదరికం కనుమరుగై పోతుందని, యువతకు బంగారు భవిష్యత్తు లభిస్తుందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. విద్యార్థులు, యువత లైబ్రరీలకు రావాలని, పుస్తకాలు చదవటం అలవాటుగా మార్చుకోవాలని, లక్ష్యాలను చేరుకోవాలని హితవు పలికారు. సూర్యాబాగ్ లోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గురువారం ఏర్పాటు చేసిన 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రంథాలయాలు మనందరికీ దారిచూపే లైట్ హౌస్ లు లాంటివని అభివర్ణించారు. పేదరికాన్ని తొలగించి వెలుగురేఖలు నింపే సాధనాలుగా గ్రంథాలయాలు కీలకపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పుస్తకాలు చదవటం నిత్య అలవాటుగా మార్చుకోవాలని హితవు పలికారు. అలాగే బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని అదే ప్రాంగణంలోని నెహ్రూ చిత్రపటానికి కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. పిల్లలందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభంలో భాగంగా వాటి ఆవశ్యకత, ఉనికి, ప్రయోజనాల గురించి కలెక్టర్ ఉపదేశించారు. పత్రికలు, పుస్తకాలు చదవటం ద్వారా ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని, జీవితంలో చీకటి తొలగి పోతుందని పేర్కొన్నారు. గ్రంథాలయాలను సరిగ్గా వినియోగించుకొని యువత భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. అబ్దుల్ కలాం వంటి ఎంతో మంది మహనీయులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకున్నారని, పుస్తక పఠనానికి ప్రాధాన్యత ఇచ్చారని గుర్తు చేశారు. చాలా మంది యువత మొబైల్ వినియోగానికి ఎక్కువ సమయం వృథా చేసుకుంటున్నారని, అలా కాకుండా వారి సమయాన్ని పుస్తకాలు చదవడానికి, గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవటానికి వెచ్చించాలని సూచించారు. జిల్లాలోని అన్ని గ్రంథాలయల్లో ప్రధాన పత్రికలు, మంచి పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. చెన్నైలోని అన్నా సెంట్రల్ లైబ్రరీ వద్ద ఎంతో మంది సివిల్ యాస్పిరెంట్స్ ఎక్కువ సమయాన్ని గడుపుతారని, వారి లక్ష్యాలను చేరుకుంటున్నారని గుర్తు చేశారు. చదువు ద్వారానే ఏదైనా సాధించుకోవచ్చని ఈ విషయాన్ని యువత గుర్తించి ముందుకు సాగాలని కలెక్టర్ హితవు పలికారు,

ప్రభుత్వ ప్రోద్బలంతో లైబ్రరీల అభివృద్ధికి చర్యలు: రాష్ట్ర ప్రభుత్వం ప్రోద్బలం, విద్యాశాఖ మంత్రి సహకారంతో జిల్లాలోని గ్రంథాలయాలను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఇటీవల మంత్రి స్థానికంగా ఉన్న లైబ్రరీలను సందర్శించారని, కొన్ని సూచనలు చేశారని గుర్తు చేశారు. ఆ మేరకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, త్వరలోనే తగిన కార్యాచరణతో ముందుకెళ్తామని వివరించారు. అనంతరం కలెక్టర్ లైబ్రరీలోని అన్ని విభాగాలను సందర్శించారు. అక్కడ పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులతో మాట్లాడారు.కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్. ప్రేమ్ కుమార్, జిల్లా కేంద్ర గ్రంథాలయ కార్యదర్శి ఆర్.సి.హెచ్. వెంకటరావు, డివిజనల్ పీఆర్వో డి. నారాయణరావు, స్థానిక ఎంఈవోలు, గ్రంథాలయ సంస్థ అధికారులు, సిబ్బంది, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

వైసిపి సోషల్ మీడియాకు సర్కార్ నజరానా కొనతాల వెంకట్రావు

అనకాపల్లి నవంబర్ 14 (ఆంధ్రపత్రిక): ప్రజాధనాన్ని ఏ విధంగా తమ సొంత ప్రయోజనాల కోసం వాడుకోవాలో జగన్ రెడ్డికి తెలిసినంతగా ఈ దేశంలో ఏ రాజకీయ పార్టీకి తెలియదని, పూర్వం గజిని గోరి కంటే ఆక్రమించుకోవడం దోచుకోవడం ఘనుడని ప్రభుత్వాన్ని ప్రైవేటు కంపెనీ లాగా నిర్వహించారని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు జగన్ రెడ్డి పై విరుచుకుపడ్డారు. సోషల్ మీడియాలో జగన్ రెడ్డి వికృత స్వరూపం తన పార్టీ అనుచరులతో సభ్య సమాజం, వసుధైక కుటుంబం అని చెప్పుకోవడానికి లేని విధంగా తల్లిని చెల్లిని చంద్రబాబు నాయుడు కుటుంబం పవన్ కళ్యాణ్ కుటుంబం లోకేష్ కుటుంబాన్ని అనిత కుటుంబాన్ని వైసీపీ కార్యకర్తలను ఉసుగొల్పి బూతు పురాణాన్ని వాడి 400 యూట్యూబ్ ఛానల్స్ లో ఎక్స్ లో సోషల్ మీడియాలో బూతులే సిగ్గుపడేలాగా వైసీపీ సోషల్ సైకోలు ఎవరిని ఎలా తిట్టాలో తాడేపల్లి ప్యాలెస్ నుండి సజ్జల రామకృష్ణారెడ్డి, సజ్జల భార్గవరెడ్డి కథ, స్క్రీన్ ప్లే, డైరెక్షన్లో, జుగుప్సాకర వ్యాఖ్యలు, వయస్సు వావి వరుస తేడా లేకుండా పోస్టులు పెట్టించారని వెంకటరావు మండిపడ్డారు. సామాజికం మాధ్యమం వేదికగా సుమారు 2000 మంది దూషణలు చేస్తూ అసభ్యకర పోస్టులు పెడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వారిని పోలీసులు చట్టం ముందు నిలబెడితే తప్పేలా ఎలా అవుతుందని, ఒకే ఉద్దేశంతో వందల మంది అభ్యంతరకర పోస్టులు పెడుతుంటే వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవడం తప్పు ఎలా అవుతుందని, ఒకే పద్ధతిలో కేసులు పెడుతుంది పోలీసులు కాదని సోషల్ మీడియాలో మీడియాలో ఒకే విధానంలో దురుద్దేశంతో పోస్టులు పెడుతున్నారని, కొన్ని సందర్భాల్లో న్యాయమూర్తులు సైతం వదిలిపెట్టడం లేదంటే దీని వెనుక జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ధైర్యంతో వారికి నెలవారి జీతాలు ప్రభుత్వ ఖజానా నుండి లబ్ధిదారులకు ఇచ్చే పథకాల ద్వారా గోల్ మాల్ చేసి అసలు లబ్ధిదారులు పేర్లు తొలగించి వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలు పేర్లతో బ్యాంకులకు పంపి వారికి జీతాలు చెల్లించారని, జగన్ రెడ్డి లాంటి మోసగాడు ప్రపంచంలో ఎక్కడా ఉండరని వెంకటరావు అన్నారు.

సోషల్ మీడియా వైసిపి కార్యకర్తల జీతాలను అమ్మ ఒడి లబ్ధిదారుల నుండి, వాహన మిత్ర పథకాల నుండి నేతన్న పథకాల నుండి లబ్ధిదారులు జాబితా మార్చి ఈ సోషల్ సైకోలు పేరుతో ఈ కుంభకోణానికి పాల్పడ్డారని దీనిపై తక్షణ సిబిఐ లేదా విజిలెన్స్ విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని వెంకటరావు కోరారు. అసెంబ్లీకి వెళ్లకపోతే నాపై అనర్హత వేటు వేస్తారా రెడీ చేయమని మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అనడం చూస్తుంటే మదమెక్కిన అహంకారంతో మాట్లాడు తున్నారని, ప్రజల పక్షాన గొంతు వినిపించాల్సిన ప్రతిపక్ష ఎమ్మెల్యే జగన్ రెడ్డి తాడేపల్లికి పరిమితమై అవాకులు చవాకులు వాగడం చూస్తుంటే బరి తెగించినోడికి తెడ్డే లింగమని వ్యవహరిస్తున్నారని వెంకటరావు మండి పడ్డారు. ఈ కార్యక్రమంలో బుద్ధ కాశీ విశ్వేశ్వరరావు పెంటకోట శివరాం పాల్గొన్నారు.

స్వాట్ దళంను ఉపసంహరించుకోవాలి

అనకాపల్లి నవంబర్ 14 (ఆంధ్రపత్రిక): జిల్లా సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ వారు కార్మికుల ఆందోళనలను అణిచివేయడానికి ప్రత్యేక దళాన్ని (స్వాట్) ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. ఇది నిరంకుశ చర్యలకు దారి తీయడమే. ప్రజాస్వామ్య దేశంలో కార్మికులు, ప్రజలు తమ సమస్యలపై నిరసన తెలియజేసే హక్కు ఉంది. దీనికి భిన్నంగా ఉగ్రవాదుల్ని అనిచేటట్టు కార్మిక. చట్టాలు పోరాటాలని అణచడానికి స్వాట్ అనే దళాన్ని 30 మందితో ఏర్పాటు చేసినట్టు, ఈదళంకి ప్రత్యేక శిక్షణ ఇచ్చి కార్మికుల ఆందోళన సందర్భంగా అణిచివేయడానికి తయారు చేసినట్టు ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో పరిశ్రమలు రావడానికి ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో అనేక రాయితీలను ప్రకటించి, ప్రభుత్వ ఆస్తులను కట్టబెడుతున్నది. వచ్చిన కంపెనీలు కార్మికుల చట్టాలు అమలు చేయకుండా, తమ ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తున్నాయి. ప్రశ్నించే కార్మిక వర్గాన్ని గొంతు నొక్కడానికి ఈ స్వాట్ దళం పనిచేసేటట్టు జిల్లా ఎస్పీ ప్రకటించడం దుర్మార్గం.

కార్మికులు తమ సమస్యలు పరిష్కారానికి పోరా టాలు నిర్వహిస్తారు తప్ప కావాలని ఎవరు ఆందోళనలు నిర్వహించరు. చేతనైతే రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి.

అంతేతప్ప ప్రశ్నించే వారి గొంతు నొక్కడానికి ఇటువంటి దళాలని ఏర్పాటు చేయడం సరైనది కాదని, వెంటనే ఈ దళాన్ని ఉపసంహరించాలని సిఐటియు అనకాపల్లి జిల్లా కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రుత్తల శంకరరావు, జి .కోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అడిగర్ల రాజు డిమాండ్ చేశారు.

ఘనంగా ప్రారంభమైన 57వ జాతీయ గ్రంథాల వారోత్సవాలు

మునగపాక, నవంబర్ 14, (ఆంధ్రపత్రిక): మండలంలోని గవర్ల అనకాపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం గ్రంథాలయం వద్ద గ్రంథాలయం వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ముందుగా నెహ్రూ, సుందరయ్య చిత్రపటాలకు గ్రామ పెద్దలు దొడ్డి కోటేశ్వరరావు, ఆళ్ల మహేశ్వరరావు, సీఐటీయూ నాయకులు వి వి శ్రీనివాసరావు లు పూలమాల వేసి నివాళులర్పించారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బాలోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఈనెల 14 నుంచి 20వ తారీకు వరకు విద్యార్థిని విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించడంతో పాటు పుస్తక పటనంపై, క్రీడలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

బాలల్లో సృజనాత్మకతను వెలికి తీసే విధంగా ఈ గ్రంథాలయ బాలల కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో బాలలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెంటకోట జోగినాయుడు, దాడి శ్రీనివాసరావు, రాపేటి పరమేశ్వరావు, పి.భాగేశ్వరావు, ప్రసాద్, ఆళ్ల సూరిబాబు, రాము, దేముళ్ల తదితరులు పాల్గొన్నారు.

సోంపురం జడ్పీ హైస్కూల్లో ఘనంగా బాలల దినోత్సవ కార్యక్రమం

వేపాడ,నవంబర్,14(ఆంధ్రపత్రిక): మండలంలోని సోంపురం జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బిపిఏ రాజు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా బాలల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి పి.బాలభాస్కరరావు పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం చిన్నారులతో పండిట్ జవహర్ లాల్ నెహ్రూ ఉన్న బాంధవ్యాన్ని విద్యార్థులకు వివరించారు.దేశానికి మొదటి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ అని తెలిపారు.ప్రతి ఒక్కరూ నెహ్రూ అడుగుజాడల్లో నడుచుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు ఎండిఎం కమిటీ వారు అరటిపళ్లను వితరణ గావించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రవి శంకర్, సి.ఆర్.పి లు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

ఒకరోజు శిక్షణా కార్యక్రమానికి హాజరు కావాలి

ఎంపీడీవో సూర్యనారాయణ

వేపాడ,నవంబర్,14(ఆంధ్రపత్రిక): ఈనెల 16న వేపాడ ఎంపీడీవో కార్యా లయంలో జరగనున్న 2024 - 25 సంవత్సరానికి గాను ఆర్.జె. ఎస్.ఏ కార్యాచరణ ప్రణాళిక, 2025 - 26 గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక/ బ్లాక్ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక మీద ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సూర్య నారాయణ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సమావేశానికి పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూ ఎస్,ఎస్.ఈ.ఆర్. పి,ఎన్.ఆర్.ఈ.జి.ఎస్, వెటర్నరీ,విద్యా,వైద్య,వ్యవసాయ, గృహ నిర్మాణ శాఖ అధికారులతో పాటు పంచాయతీ కార్యదర్శులు, సచివా లయ వివో ప్రెసిడెంట్స్, డిజిటల్ అసిస్టెంట్లు తదితర శాఖల అధికారులు హాజరుకావాలని ఆయన కోరారు.

గ్రంథాలయాల ద్వారా విద్యార్థులు పఠనాశక్తి పెంపొందించుకోవాలి

మండల విద్యాశాఖ అధికారి బాల భాస్కరరావు

వేపాడ,నవంబర్,14(ఆంధ్రపత్రిక): గ్రంథాలయాల ద్వారా విద్యార్థులు పఠనాసక్తి పెంపొందించుకోవాలని మండల విద్యాశాఖ అధికారి పి.బాల భాస్కరరావు కోరారు. మండల కేంద్రంలో గల శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి ఆధ్వర్యంలో జరుగుతున్న జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో గురువారం ఆయన పాల్గొన్నారు.విద్యార్థులకు గ్రంథాలయాల ఆవశ్యకతను వివరించారు.విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో వేపాడ జిల్లా ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కన్నయ్య తదితర సీఆర్పీలు పాల్గొన్నారు.

కర్రి సాయికృష్ణ ఆధ్వర్యంలో వేగవంతంగా టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

మునగపాక, నవంబర్ 14, (ఆంధ్రపత్రిక): మునగపాక గ్రామంలో రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కర్రి సాయి కృష్ణ ఆధ్వర్యంలో వేగవంతంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం చేయడం జరుగుతుంది. మునగపాక మెయిన్ రోడ్డులో గల ఎర్ర వెంకయ్య వీధి, వేగి వీధి సభ్యత్వాలు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జి కాండ్రేగుల పరదేశి నాయుడు, యూనిట్ ఇన్చార్జ్ విల్లూరి నర్సింగరావు, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి పెంటకోట శ్రీరామ్మూర్తి, వేగిదేవతనాయుడు,విల్లూరి సాయిరాం పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై సిపిఎం ప్రజా పోరులో భాగంగా సచివాలయాలు వద్ద ధర్నాలు

అచ్యుతాపురం, నవంబర్ 14, (ఆంధ్రపత్రిక): అచ్యుతాపురం మండలంలో గల తిమ్మరాజుపేట, హరిపాలెం, చౌడపల్లి, పూడిమడక సచివాలయాలు వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నాలు నిర్వహించి, సెక్రెటరీలకు వినతిపత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మండల కార్యవర్గ సభ్యులు కర్రీ అప్పారావు, కోండ్రపు సోమనాయుడు, చేపల తాతయ్య మాట్లాడుతూ పెరుగుతున్న నిత్యవసర ధరలతో సామాన్య ప్రజలు అల్లాడిపోతున్నారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ధరల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, నిరుద్యోగం, మహిళలపై దాడులు, అత్యాచారాలు అరికట్టాలని, ట్రూ అప్ చార్జీల పేరుతో పెంచిన కరెంటు చార్జీలు రద్దు చేయాలని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కరెంటు చార్జీలను పెంచి ప్రజలపై భారాలు వేయటం తగదని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ వంటి ప్రభుత్వ రంగ సంస్థల కాపాడుకోవడం, ధరల నియంత్రణ చేయాలని పూడిమడక మత్స్యకారులకు వేట నిషేధం డబ్బులు ఇవ్వాలని, పెండింగ్ ప్యాకేజీలు వెంటనే పరిష్కరించాలని, జట్టి నిర్మాణం చేపట్టాలని, మత్స్యకారులు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని, ఉపాధి హామీ పనులు వెంటనే మొదలుపెట్టి కౌలు రైతులకు కౌలు కార్డులు, ఇల్లు కట్టుకునేందుకు ఇంటిలోను ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, చౌడపల్లిలో సచివాలయం పక్కనే ఉన్న కాలనీలో మంచినీటి సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శరగడం రాముNాయుడు, నడుపూరు సన్యాసిరావు, ఆర్.లక్ష్మి, రమణ, చౌడేపల్లి అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మ బిటియంగా రాజశేఖర్ బాధ్యతలు

కోరుకొండ, నవంబర్ 14 (ఆంధ్రపత్రిక) : కోరుకొండ ఆత్మ బిటిఎంగా జి రాజశేఖర్ బాధ్యతలు స్వీకరించారు. ఆయన గతంలో ఇక్కడ విధులు నిర్వహిస్తూ, గన్నవరం సమీకృత సమాచార కేంద్రం డిప్యూటేషన్ పై నాలుగేళ్ల క్రితం బదిలీ అయ్యారు. తాజాగా అక్కడనుండి నుండి రాజశేఖర్ కోరుకొండ బీటీఎంగా బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వాన్నించే రైతు సంక్షేమ కార్యక్రమాలను సక్రమంగా అమలు చేయడం జరుగుతుందన్నారు.

అగ్ని బాధిత కుటుంబాలకు బెరయా బాప్టిస్ట్ ఫాస్టర్స్ సహాయం

ఎటపాక నవంబర్ 14(ఆంధ్రపత్రిక) :దుమ్ముగూడెం మండలపరిధిలోని లచ్చిగూడెం గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో రెండు ఇళ్ళు దగ్ధమైనాయి అందులో రెండు ఇళ్లు ఒకటి మీడియం సురేష్ వయస్సు (23) అనాథ మరియు మీడియం సరిత(30)ఒక బాబు భర్త సంవత్సర క్రితం చనిపోయారు ఈ రెండు కుటుంబాలు కూలికి పోయిన సందర్భంలో విద్యుత్ షర్క్యూట్ తో సుమారుగా 4 లక్షల నష్టం వాటిల్లిందని కట్టుకున్న బట్టలు తప్ప అన్ని కాలిపోయి ఆ రెండు కుటుంబాలు రోడ్ మీద పడిపోయాయి ఇది చూసిన బెరయా బాప్టిస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఫాస్టర్ భీమయ్య చలించి పోయి నిత్యావసర వస్తువులు మరియు బకెట్స్ గిన్నెలు నగదు సహాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు

ఈ సందర్భంగా ఫాస్టర్ ఈ విధంగా అన్నారు ఆ రెండు కుటుంబాలను ఆదుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఫాస్టర్ జలకం.గంగరాజు , పాస్టర్ జలకం .భీమయ్య ఫాస్టర్ ఎస్ బాబు తదితరులు పాల్గొన్నారు

శ్రీ విఘ్నేశ్వర అన్నప్రసాద ట్రస్ట్ నకు రూ.10,000/- విరాళం

ఆంధ్ర పత్రిక అయినవిల్లి నవంబర్ 14 రావులపాలెం వాస్తవ్యులు ప్రడాల సూర్య వెంకట సత్యనారాయణ రెడ్డి సరిత దంపతులు శ్రీ విఘ్నేశ్వర స్వామి వారిని దర్శించి, శ్రీ విఘ్నేశ్వర అన్నప్రసాద ట్రస్ట్ నకు విరాళంగా .10,000/- లు సమర్పించినారు. వీరికి ఆలయ ప్రధాన అర్చకులు ఆశీర్వచనం అందజేసి శేష వస్త్రములతో సత్కరించి స్వామి వారి చిత్రపటం అందజేసినారు.

ప్రభుత్వ వేదికలపై.......సాహితీ సభల నిర్వహణకు అనుమతి ముఖ్యమంత్రి నిర్ణయంపై కవిసంధ్య హర్షం

యానాం, నవంబర్14 (ఆంధ్రపత్రిక) యానాంలోని ప్రభుత్వ వేదికలపై సాహితీ, సాంస్కృతిక సభలు నిర్వహించుకోవడానికి పుదుచ్చేరి ముఖ్యమంత్రి ఎన్.రంగస్వామి అనుమతి ఇవ్వడం పట్ల ప్రముఖకవి, కవిసంధ్య పత్రిక సంపాదకులు, కళారత్న డాక్టర్ శిఖామణి హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు ప్రైవేటు సభలు ప్రభుత్వ వేదికలపై నిర్వహించడానికి అనుమతి లేదని,ప్రస్తుతం పుదుచ్చేరి ముఖ్యమంత్రి యానాం లోని ఆయా ప్రభుత్వ వేదికలపై సాహితీ సభలు నిర్వహించుకోవడానికి అనుమతితో పాటు ఉచితంగా ఇవ్వాలని కూడా ఆదేశాలు ఇవ్వడంఎంతో అభినందనీయం అన్నారు. యానాంలో సాహిత్య, కళారంగాలకు

చేయూతనిచ్చే ఇంత మంచి నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రంగస్వామికి కవిసంధ్య తరపున ధన్యవాదాలు తెలిపారు. ప్రతీఏటా కవిసంధ్య నిర్వహించే యానాం కవితోత్సవంను వచ్చే మార్చి 21న స్థానిక చిల్డ్రన్ ఆడిటోరియం లేదా అంబేడ్కర్ మున్సిపల్ కళ్యాణ మండపంలో నిర్వహిస్తామని ఈ సందర్భంగా శిఖామణి తెలిపారు. అనుమతి రావడానికి కృషి చేసిన ఢిల్లీలో పుదుచ్చేరి ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావుకు, ప్రాంతీయ పరిపాలనాధికారి మునిస్వామికి శిఖామణి కృతజ్ఞతలు తెలిపారు.

విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన దాట్ల దేవదానంరాజు, పొనుగుమట్ల విష్ణుమూర్తిలకు ఆయన అభినందనలు తెలిపారు.

చేపట్టిన స్విమ్మింగ్ పూల్ క్లీనింగ్, మరమత్తు పనులు

యానాం, నవంబరు14(ఆంధ్రపత్రిక) : యానాం లోని జి.ఎం.సి.బాలయోగి క్రీడా ప్రాంగణం ఆవరణలో గల స్విమ్మింగ్ పూల్ క్లీనింగ్, మరమత్తు పనులు చేపట్టారు.యానాం ప్రజా పనులశాఖ ఆధ్వర్యంలో పనులు జరుగుతున్నాయి.స్విమ్మింగ్ పూల్ లోని నీటిని మోటార్లతో తోడుతున్నారు.అలాగే యాసిడ్ తో గోడలను, అడుగు భాగాన్ని శుభ్రం చేస్తున్నారు.గత కొన్ని సంవత్సరాలుగా స్విమ్మింగ్ పూల్ ను పూర్తి స్థాయిలో క్లీనింగ్ చేయలేదు. ప్రస్థుతం క్లీనింగ్ తో పాటు కొన్ని మరమ్మత్తు పనులు కూడా చేపట్టనున్నారు. స్విమ్మింగ్ పూల్ ను ఇప్పటి వరకు శిక్షణకే వినియోగించారు. ప్రస్థుతం పోటీలు కూడా నిర్వహించడానికి అనువుగా స్విమ్మింగ్ పూల్ ను తీర్చిదిద్దనున్నారు. బాలయోగి క్రీడా ప్రాంగణం ఇన్చార్జి, పిఈటీ ప్రకాష్(స్వామి), శాయ్ ఇన్చార్జి ఉదయ్ లు పర్యవేక్షించారు.

చేనేత కార్మికుల వర్క్ షెడ్లు

నిర్మాణ లబ్ధిని విడుదల చేయించండి

అమలాపురం ఎమ్.పి జి.యం హరీష్ బాలయోగి ని కలిసిన నేతలు.

అమలాపురం నవంబర్ 14 ఆంధ్ర పత్రిక చేనేత కార్మికులకు ఆర్థిక చేయూతనందించేందుకు కేంద్రప్రభుత్వం జాతీయ చేనేత అభివృద్ధి పథకం ద్వారా అమలు చేస్తున్న"హత్ ఖర్గ సంవర్ధక సహాయక్"లో భాగంగా అయినవిల్లి మండలం నుంచి ఎంపికైన 42 మంది చేనేత కార్మికుల ఆర్థిక లబ్దిని తక్షణమే విడుదల చెయ్యాలని అయినవిల్లి మాజీ జెడ్పీ టీసీ గంగుమళ్ళ కాశీ అన్నపూర్ణ శ్రీనివాస్ నేతృత్వంలో స్థానిక పార్లమెంటు సభ్యులు, చేనేత మరియు జౌళి శాఖ స్టాండింగ్ కమిటీ సభ్యులు శ్రీ గంటి హరీష్ మాధుర్ ను కలిసి,పెండింగ్ లో వున్న ఆర్థిక లబ్ధికి సంబంధించిన పూర్తి వివరాలను అందచేసి,సమస్య తీవ్రతను తెలియచేశారు.సదరు ఆర్థిక ప్రయోజనం ద్వారా వ్యక్తిగత వర్క్ షెడ్లు (మగ్గాలు) నిర్మాణం చేసుకుని చేనేత కార్మికులు జీవనోపాధిని మెరుగుపరుచుకోవడానికి సహకరించాలని హరీష్ మాధుర్ ని అమలాపురం పార్లమెంట్ కార్యాలయంలో కోరారు.మండలంలోని 110 మంది చేనేత పనివారు ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకోగా,రాష్ట్ర స్థాయిలో వివిధ ప్రామాణికాల ఆధారంగా,గ్రామాలు వారీగా 42 మందిని అర్హతలుగా గుర్తించారని తెలిపారు.సదరు జాబితా చేనేత డెవలప్మెంట్ కమీషనర్,న్యూఢిల్లీ వారికి రాష్ట్ర అధికారులు ద్వారా పంపారని తెలిపారు.సమస్యను ఆశాంతం విన్న పార్లమెంటు సభ్యులు శ్రీ హరీష్ మాధుర్ స్పందిస్తూ,న్యూఢిల్లీ లోని చేనేత కమీషనర్ తో వ్యక్తిగతంగా మాట్లాడి,సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఎమ్.పి. ని కలిసిన వారిలో సొసైటీ మాజీ అధ్యక్షులు అంకం వీర్రాజు, గంగుమళ్ళ శ్రీనివాస్ సొసైటీ సభ్యులు తదితరులు ఉన్నారు

సి. పి. యం. పార్టీ ప్రజా సంక్షేమనికై పోరు..!

- స్మార్ట్ మీటర్ల విధానం రద్దు చేయాలని సిపిఎం డిమాండ్

వి.ఆర్. పురం, నవంబర్ 14 (ఆంధ్రపత్రిక) రాష్ట్ర వ్యాప్తంగా సిపిఎం ఇచ్చిన పిలుపులో భాగంగా గురువారం మండల కేంద్రం రేఖపల్లిలో రెవిన్యూ కార్యాలయం ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.స్థానిక పార్టీ కార్యాలయం నుండి యం. ఆర్. ఓ. కార్యాలయం వరకు ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. తదుపరి తహసీల్దార్ కార్యాలయంలో ధర్నా చేపట్టారు. స్మార్ట్ మీటర్లు విధానం రద్దు చేసి విద్యుత్ భారాన్ని ప్రభుత్వమే చెల్లించాలని ,నిత్యవసర ధరలు తగ్గించాలని,2022 వరదల ప్రామాణికంగా ప్రాజెక్టు ముంపు గ్రామాలను గుర్తించి నిర్వాసితులు అందరికీ ప్యాకేజి పునరావాసం ఇవ్వాలని భూనష్ట పరిహారం చెల్లించాలని ప్రత్యేక ఏజెన్సీ డి ఏస్ సీ నిర్వహించాలని ,అన్నవరం వాగు పై తక్షణమే హైలెవల్ వంతెన నిర్మాణానికి నిధులు రిలీజ్ చేసి పనులు ప్రారంభించాలని పెద్దమట్టపల్లి నుండి నర్సింగపేట వరకు బిటి రోడ్డు వేయాలని, టేకులూరు నుండి కుందులూరు వరకు బిటి రోడ్డు నిర్మించాలని శీరామగిరి నుండి కల్తునూరు వరకు రహదారి వేయాలని పెండింగ్ తునికాకు బోనస్ ఇవ్వాలని వలస ఆదివాసీ గ్రామాల వారికి కులధృవీకరణ పత్రాలు మంజూరు చేయాలని మారుమూల గ్రామాల రహదారులు మరమ్మత్తులు చేయాలని తదితర డిమాండ్ లు తో కూడిన వినతి పత్రాన్ని కార్యాలయ సీనియర్ అసిస్టెంట్. రవ్వ రామయ్యా కు నాయకులు అందించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల నాయకులూ పులి సంతోష్ కుమార్ మండల కార్యదర్శి సోయం చినబాబు మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొచ్చిన స్మార్ట్ మీటర్ల విధానం ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేశారు మారు మూల గ్రామాలకు రహదారులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తక్షణం రోడ్లు నిర్మాణానికి నిధులు పెట్టి రోడ్లు వేయాలని సిపిఎం మండల కార్యదర్శి సోయం చినబాబు డిమాండ్ చేశారు . ఏజెన్సీ డి ఏస్ సీ నిర్వహించాలని అన్నవరం వాగు పై వంతెన పనులు చేపట్టాలనీ నాయకులు డిమాండ్ చేశారు నిర్వాసితులకు 2022 ప్రామాణికంగా చేసి పరిహారం పునరావాసం చెల్లించాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పంకు సత్తిబాబు , వడ్డాది రమేశ్ , కుంజా నాగిరెడ్డి, పోడియం శ్రీరామమూర్తి కారం సుందరయ్య , సోడి మల్లయ్య కాంతారావు కమ్మ చిచ్చు సత్తిబాబు సీహెచ్ సుబ్బారావు ఎంపిపి కారం లక్ష్మి సర్పంచ్ వెట్టి లక్ష్మి వేటగాని సూరి నాగరాజు రమేష్ ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

నరసాపురం జనవాణిలో రీసర్వే సమస్యలు

సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం

జనసేన పార్టీ నాయకురాలు బత్తులు వెంకటలక్ష్మి

కోరుకొండ, నవంబర్ 14 (ఆంధ్రపత్రిక) : కోరుకొండ మండలం నరసాపురం గ్రామంలోగురువారం సాయంత్రంరాజనగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సతీమణి, జనసేన నా సేన కోసం నా వంతు కమిటీ కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి జనవాణి కార్యక్రమం నిర్వహించారు. కోరుకొండ మండల జనవాణి ఇన్చార్జ్ ముక్కా రాంబాబు అధ్యక్షతన నిర్వహించిన సభలో పెద్ద సంఖ్యలో గ్రామస్తులు హాజరై వారి సమస్యలపై వెంకటలక్ష్మికి అర్జీలు అందజేశారు. ఈసందర్భంగా బత్తుల వెంకటలక్ష్మి మాట్లాడుతూ, వచ్చిన అర్జీలలో ప్రధానంగా గతంలో జరిగిన భూ రిసర్వే సమస్యలు ఎక్కువగా ఉన్నాయని తెలియజేశారు. అదేవిధంగా రేషన్ కార్డులు, ఇంటి స్థలాలు, ఇల్లు, పింఛన్లు సమస్యలపై అర్జీలు వచ్చాయన్నారు. వచ్చిన ప్రతి సమస్యను ఎన్డీఏ ఆధ్వర్యంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రాజకీయాలకతీతంగా ప్రజా సమస్యలు పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు అడ్డాల శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు బదిరెడ్డి దొర, వేగిశెట్టి రాజు, చిట్టిప్రోలు సత్తిబాబు, తన్నీరు తాతాజీ, జనసేన గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రగడ జోగారావు, సోషల్ మీడియా కన్వీనర్ దేవివరప్రసాద్, యువ నాయకులు బొజ్జపు సురేష్, మట్ట నాగేశ్వరరావు, దాకారపు ప్రసాద్, సతీష్, త్రిపురశెట్టి తాతాజీ, వెలిసి బుచ్చిరాజు, మారిశెట్టి త్రిమూర్తులు, నలమోలు రాజు, నాయకులు టిడిపి నాయకులు కట్ట సత్తిబాబు, దాకారపు తాతయ్య, చొంగ తేజ, స్థానిక జనసేన పార్టీ కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్యలో మహిళలు అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో నరసన్న మెట్ల దీపోత్సవం

వల్లేపల్లి దుర్గారావు దంపతులచే పూజలు

కోరుకొండ, నవంబర్ 14 (ఆంధ్రపత్రిక) : కార్తీకమాసం పర్వదినం పురస్కరించుకుని చారిత్రక ప్రసిద్ధిగాంచిన కోరుకొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయ కొండమెట్లకు గురువారం రాత్రి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వల్లేపల్లి దుర్గారావు దంపతుల వారి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో దీపోత్సవ కార్యక్రమం జరిగింది. ఆలయ అర్చక స్వామి వాడపల్లి నాగాచార్యులు మంత్రోచ్చారణతో ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి పాదాల వద్ద ఈ పూజల అనంతరం ఆలయ ఆవరణ, కొండమెట్ల ఇరువైపులా దీపోత్సవం జరిగింది. అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో కాపవరం మాజీ సర్పంచ్ తెలగంశెట్టి వెంకటలక్ష్మి శ్రీను దంపతులు, కోరుకొండ మాజీ సొసైటీ అధ్యక్షులు పుల్లపు వీరన్న కాపు, అధ్యక్షులు బదిరెడ్డి దొర, మాజీ సర్పంచ్ తాటికొండ శ్రీను, చింతల దేవికన్నారావు, బడగల్లపాటి శ్రీనివాస్,కామిశెట్టి దొరబాబు, తిరుమల చిట్టిబాబు, శ్రీరంగం మునీశ్వరరావు, శీలం రాంబాబు, ఏడుకొండలు పెద్ద సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దివాన్ చెరువు ఫ్రూట్స్ మార్కెట్ కమిటీ కార్తీక వన సమారాధన

మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా హాజరు

కోరుకొండ, నవంబరు 14 (ఆంధ్రపత్రిక) : రాజానగరం మండలం దివాన్ చెరువు గ్రామంలో చెలుమూరి వెంకట శ్రీనివాస్ తోట నందు దివాన్ చెరువు ఫ్రూట్ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన కార్యక్రమం గురువారం ఎంతో ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు రాజానగరం మాజీ శాసనసభ్యులు జక్కంపూడి రాజా పాల్గొన్నారు.ఈసందర్భంగా ఫ్రూట్ మార్కెట్ వర్తక సంఘ సభ్యులు ఆధ్వర్యంలో జక్కంపూడి రాజాను ఘనంగా సత్కరించారు.ఈసందర్భంగా జక్కంపూడి రాజా మాట్లాడుతూ, అన్ని వర్గాల ప్రజలు వన సమరాధన కార్యక్రమాన్ని ఎంతో చక్కగా నిర్వహించు కుంటారని, కుటుంబ సమేతంగా ఆహ్లాదకరంగా గడపడానికి కార్తీక వన సమారాధనలు వేదికలు అవుతాయన్నారు. దివాన్ చెరువు ఫ్రూట్ మార్కెట్ వర్తక వ్యాపార స్తులకు ఎవరికి ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా తప్పక తమ దృష్టికి తీసుకొస్తే వాటిని పరిష్కరించే విధంగా అన్ని చర్యలు చేపడతామన్నారు... ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఫ్రూట్ మార్కెట్ వర్తక సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక పై శిక్షణ

కోరుకొండ, నవంబర్ 14 (ఆంధ్రపత్రిక) : ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల ప్రజా పరిషత్ కార్యాలయం యందు గురువారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.అశోక్ కుమార్ ఆధ్వర్యంలో "గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక" పై శిక్షణా కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా గ్రామ పంచాయతీలు అభివృద్ధి చెందడానికి తీసుకోవాల్సిన చర్యలు, వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం, అభివృద్ధికై నిర్దేశించిన 9 లక్ష్యాలు కోసం శిక్షణ ఇచ్చారు. గ్రామ సభల ప్రాధాన్యత, ఇతర శాఖల అవసరాలకై బడ్జెట్ కేటాయింపులుపై శిక్షణ ఇచ్చారు. ఈశిక్షణలో విస్తరణాధికారి (పం.రా%డ% గ్రా.అ) అధికారి బి.మహేశ్వర ప్రతాప్, మండల విద్యాశాఖ అధికారి కుశలవదొర, పంచాయతీ కార్యదర్శుల, డిజిటల్ అసిస్టెంట్స్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్ర కొప్పుల వెలమ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టరుగా మహేష్

కె.కోటపాడు,నవంబర్14(ఆంధ్రపత్రిక): తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు రొంగలి మహేష్ రాష్ట్ర కొప్పుల వెలమ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టరుగా నియమితులయ్యారు.మండలంలో పైడంపేట గ్రామానికి చెందిన మహేష్ ను ఉన్నత పదవీ,బాధ్యతల్లో ప్రభుత్వం నియమించడం పట్ల మండల తెలుగుదేశంపార్టీ శ్రేణులు, అభిమానులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు హర్షంవ్యక్తం చేశారు. పలువురు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ కొప్పుల వెలమల సంక్షేమం,అభివృద్ధి కోసం తనకు బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి లోకేష్ కు, అనకాపల్లి పార్లమెంట్ సభ్యుడు డాక్టరు సి.ఎం. రమేష్ కు, మాడుగుల శాసన సభ్యులు, రాష్ట్ర మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తికి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు, అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను శక్తి వంచన లేకుండా నిర్వహిస్తానని రాష్ట్ర కొప్పుల వెలమ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ నూతన డైరెక్టరు మహేష్ అన్నారు.

లైసెన్సు లేకుండా వాహనాలు నడపరాదు: ఎస్సై నాగలక్ష్మి

మొగల్తూరు నవంబర్ 14 (ఆంధ్ర పత్రిక) వాహనాలు నడిపే వారు తప్పనిసరిగా లైసెన్సు దగ్గర ఉంచుకోవాలని మొగల్తూరు సబ్ ఇన్స్పెక్టర్ 2 నాగలక్ష్మి అన్నారు. గురువారం మొగల్తూరులో 2006 జాతీయ రహదారిపై వాహనాల్ని ఆమె తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మా ఆంధ్ర పత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ గత రెండు రోజుల నుండి మొగల్తూరు జాతీయ రహదారిపై వాహనాలను తనిఖీ చేయగా 42 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని ఆమె సూచించారు. తల్లిదండ్రులు తమ కుమార్తెలకు కుమారులకు లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపేందుకు అనుమతి ఇవ్వరాదని కోరారు.

పోసాని కృష్ణమురళిపై గోకవరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

గోకవరం, నవంబర్ 14 (ఆంధ్రపత్రిక) : సినీ రచయిత నటుడు పోసాని కృష్ణ మురళిపై కఠిన చర్యలు చేపట్టాలని గోకవరం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తిరుమల తిరుపతి దేవస్థాన ధర్మ కర్తల మండలి చైర్మన్, టీవీ 5 చైర్మన్ బి.ఆర్.నాయుడు పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకుగాను పోసానిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని రాజానగరం నియోజవర్గం గోకవరం మండల టీవీ 5 విలేకరి కొంగరపు రాజు గోకవరం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. స్థానిక ఎస్సై పవన్ కుమార్ కు పోసాని మాట్లాడిన మాటలను సోషల్ మీడియా ద్వారా వివరించడం జరిగింది. సభ్య సమాజం సిగ్గుపడేలా పోసాని వ్యవహరిస్తున్నారని గౌరవప్రదమైన ఉన్నత స్థానంలో ఉన్నటువంటి బి.ఆర్. నాయుడు పై అగౌరవంగా కించపరుస్తూ పోసాని చేసిన వ్యాఖ్యలు క్షమించరానివని అందుకుగాను పోసాని కృష్ణ మురళి పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొనడం జరిగింది.

కృష్ణ మురళిపై ఫిర్యాదు..

బాపట్ల ప్రతినిధి,నవంబర్ 14 (ఆంధ్రపత్రిక): కృష్ణ మురళిపై పోలీసులకు ఫిర్యాదు చేసిన జానసేనా నాయకులు. గత ప్రభుత్వంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన పోసాని కృష్ణమురళిపై తగు చర్యలు తీసుకోవాలని ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గుంటుపల్లి తులసి కుమారి పేర్కొన్నారు.గురువారం బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్ నందు పట్టణ సీఐ ఆర్ అహ్మద్ జానీకి ఫిర్యాదును లిఖితపూర్వకంగా అందించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ యువ నాయకుడు కారుమూరి అంజినేష్, కర్లపాలెం మండలం నాయకుడు గొట్టిపాటి శ్రీకృష్ణ, పిట్ల వాని పాలెం మండల నాయకుడు మడసాని బాలాజీ పాల్గొన్నారు.

నూతన సర్వీసింగ్ సెంటర్ ప్రారంభం

నాదెండ్ల, నవంబర్ 14(ఆంధ్రపత్రిక):మండలంలోని సాతులూరు చందవరం సెంటర్ బెంగళూరు బేకరీ పక్కన నూతన సర్వీసింగ్ పాయింట్‌ను బాలల దినోత్సవం అయినా గురువారం నాడు మండల పార్టీ అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ సర్వీసింగ్ పాయింట్ ఏర్పాటుచేసిన ఖాసింతో పాటు పలువురు ముస్లింలు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి తెలుగుదేశం పార్టీలో సూర్యకాయన కార్యకర్తలుగా పనిచేస్తున్నారన్నారు. కాసిం జీవనోపాధి కోసం ఈ సర్వీసింగ్ సెంటర్ ఏర్పాటు చేసుకున్నారన్నారు. ముందుగా రిబ్బన్ కట్ చేసి సర్వీసింగ్ పాయింట్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కరీం, భాష, మస్తాన్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

పని వద్దు-బడి ముద్దు

- నేటి బాలలే-రేపటి పౌరులు.
- బాలల హక్కులను పరిరక్షించాలి
- కలెక్టర్

బాపట్ల ప్రతినిధి,నవంబర్ 14 (ఆంధ్రపత్రిక): బాలలంతా పాఠశాలల్లోనే ఉండాలి, వారి హక్కులను పరిరక్షించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. బాలల దినోత్సవం సందర్భంగా బాపట్ల పట్టణంలో నిర్వహించిన ర్యాలీని జిల్లా కలెక్టర్ గురువారం జెండా ఊపి ప్రారంభించారు. తొలుత బాల సదన్ వద్ద ఏర్పాటుచేసిన చాచా నెహ్రూ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ ఘనంగా నివాళులర్పించారు. మహిళా, శిశు సంక్షేమశాఖ, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీ బాల సదన్ నుంచి పాత బస్టాండ్ కూడలి వరకు సాగింది. అనంతరం పాత బస్టాండ్ వద్ద మానవ హారం నిర్వహించారు. బాలలను పనికి పంపవద్దు-బడికి పంపాలని, నేటి బాలలే- రేపటి పౌరులని బాల సదన్ లోని చిన్నారులు నినదించారు. బాలలకు విద్యానందించే బాధ్యత ప్రభుత్వానిదేనని జిల్లా కలెక్టర్ చెప్పారు. బాలల హక్కులను పరిరక్షించాలి, అత్యంత అపురూపంగా బాలలను పెంచాలని కలెక్టర్ సూచించారు. విద్య హక్కు చట్టం అమలులో భాగంగా చిన్నారులందరికీ ఉచిత విద్య అందించాలన్నారు. బాల బాలికలకు సమానంగా విద్యను అందించాలని, సమాన హక్కులు వారికి కల్పించాలన్నారు. వారి హక్కులు ఉల్లంఘనకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో బాలలు ఎదిగే అవకాశాలు కల్పించాలన్నారు. బాలల హక్కులు పరిరక్షిస్తూ... వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలన్నారు. బాలలను పనికి పంపవద్దు, ఏ ప్రాంతంలోనైనా బడి ఈడు పిల్లలు బడి వెలుపట ఉండరాదన్నారు. ఎక్కడైనా... ఎప్పుడైనా బాలలు పనిలో ఉన్నట్టు కనిపిస్తే ప్రజలు నేరుగా 1098 చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేయాలన్నారు. బాలికల అక్రమ రవాణా అరికట్టాలని ఆయన సూచించారు. పిల్లలను చదివిస్తే ఆర్థిక ఇబ్బందులంటూ పాఠశాలలకు పంపకుండా ఇంట్లోనే ఉంచడం నేరంగా పరిగణించాల్సి ఉంటుందన్నారు. నిరుపేదలకు సైతం ఉచితంగా విద్య, వసతి కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు చేపడుతున్నాయన్నారు. బాలల భవిష్యత్తును కాపాడాలన్నారు. కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ పీడీ ఉమా, డీఈవో పురుషోత్తం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ, బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, తహసిల్దార్ సలీమా, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

శుక్ర, శని, ఆదివారాల్లో నగరంలో
నీటి సరఫరాకు అంతరాయం

కార్పొరేషన్, నవంబర్ 14 (ఆంధ్రపత్రిక):నగరంలో శుక్ర, శని, ఆదివారాల్లో నగరంలో నీటి సరఫరా కు అంతరాయం కలుగుతుందని కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. గుంటూరు నగరంలోని నెహ్రూ నగర్ నుండి హెచ్ఎల్ఆర్ రిజర్వాయర్‌కు త్రాగునీటి సరఫరా జరిగే 800 ఎంఎం డయా పిఎస్సీ పైప్ లైన్‌పై సంజీవయ్య నగర్ రైల్వే గేటు వద్ద ఏర్పడిన లీకులను శుక్రవారం మధ్యాహ్నం నుండి చేపట్టడానికి జిఎంసి ఇంజినీరింగ్ అధికారులు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశారని, లీకు మరమత్తు పనుల వలన నగరంలో పలు ప్రాంతాల్లో శుక్రవారం, శనివారం, ఆదివారం త్రాగునీటి సరఫరాలో అంతరాయం కల్గుతుందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు గురువారం తెలిపారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ, సంజీవయ్య నగర్ రైల్వే గేటు దగ్గర ప్రధాన పంపింగ్ లైన్ పై ఏర్పడిన లీకుల వలన హెడ్ వాటర్ వర్క్స్ నుండి సరఫరా జరుగుతున్న నీటిలో అధిక శాతం లీకుల ద్వారా వృధా అవుతుందన్నారు. ఫలితంగా నగరంలో త్రాగునీటి సరఫరాపై ప్రభావం పడుతుంద న్నారు. లీకు మరమత్తు పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాల్సిన అవసరం మేరకు శుక్రవారం ఉద యం సరఫరా అనంతరం పనులను చేపట్టడానికి ఇంజినీరింగ్ అధికారులు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకున్నారని పేర్కొన్నారు. పనుల వలన లక్ష్మీపురం, స్తంభాల గరువు, గుజ్జనగుండ్ల, ఏటి అగ్రహారం, ఏఎంసి, హౌసింగ్ బోర్డ్, కోర్ట్ కాంపౌండ్, కెవిపి కాలనీ, వికాస్ నగర్, శ్యామలా నగర్, హనుమయ్య నగర్, నెహ్రూ నగర్, రాజీవ్ గాంధి నగర్, బొంగరాల బీడు, వసంతరాయపురం, శారదా కాలనీ రిజర్వాయర్ల పరిధిలో శుక్రవారం సాయంత్రం, శనివారం రోజు పూర్తిగా నీటి సరఫరా నిలిపి వేయడం జరుగుతుందన్నారు. ఆదివారం ఉదయం పాక్షికంగా, సాయంత్రం నుండి యధావిధిగా సరఫరా జరుగుతుందన్నారు. కావున నగర ప్రజలు త్రాగునీటి సరఫరాలో అంతరాయం గమనించి, తగిన ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు.

వైసీపీ కార్యకర్తను ఫోన్లో
పరామర్శించిన మాజీ ముఖ్యమంత్రి జగన్

పిడుగురాళ్ల, నవంబర్ 14 (ఆంధ్రపత్రిక):పిడుగురాళ్ళ మండలం జూలకల్లు గ్రామంలో ఇటీవలే వైసీపీ కార్యకర్తపై జరిగిన అమానుష ఘటనపై డాక్టర్ అశోక్ బాబుకు ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకున్న మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, టీడీపీ పార్టీ అధికారంలోకి రాగానే వికృత చేష్టలు చేస్తూ వైసీపీ కార్యకర్తలపై విరుచుపడి కాళ్ళు, చేతులు విరచడం దురదృష్టకరమన్న జగన్మోహన్ రెడ్డి, చంద్రబాబు,పవన్ చెప్పేవి ఒకటి,చేసేది మరొకటి తీవ్రమైన సంఘటనలు కళ్ళ ముందు కనపడుతున్నా కనీసం కనికరం లేకుండా ముసుగులో దాడులు జరుపుతున్నారని నిప్పులు చెరిగారు.కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేసి తనని దెబ్బతీయాలనుకోవడం చంద్రబాబు అవివేకం, వైసీపీ కార్యకర్తలపై దాడులకు కాలం సమాధానం చెబుతుందని మండిపడ్డారు. లక్ష్మారెడ్డిపై దారుణంగా రాడ్లతో దాడిచేస్తే ఎముకలు విరిగి మంచానికి పరిమితమైన పరిస్థితి ఉంటే పోలీసులు కేసులో చిన్న చిన్న సెక్షన్లు చేర్చి కేసును నీరుకార్చడం దుర్మార్గపు చర్యగా భావిస్తున్నామని ఈ కేసుకు సంబంధించిన పోలీసులుపై ప్రవేట్ కేసులు వేసి తమ కార్యకర్తకు న్యాయం చేస్తామన్న జగన్, అదేవిధంగా బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకొని అండగా నిలుస్తామని డాక్టర్ అశోక్ బాబుతో క్షుణ్ణంగా వివరించారు. అవసరమైతే సందర్భాన్ని బట్టి వైసీపీ కార్యకర్తలకు వెన్నెంటె నిలబడి ఉండాలని డాక్టర్ అశోక్ బాబును ఆదేశించిన జగన్మోహన్ రెడ్డి.

బాలల హక్కులను పరిరక్షించాలి: జనసేన

పిడుగురాళ్ల, నవంబర్ 14 (ఆంధ్రపత్రిక): నేటి బాలలే రేపటి పౌరులని, మారుతున్న కాలమాన పరిస్థితు ల్లో పిల్లలకు ప్రాథమిక విద్య హక్కుగా వినియోగించుకోవాలని, బాలకార్మికుల చట్టం సక్రమంగా పనిచెయ్యాలని, నేటి బాలలే రేపటి పౌరులని, ప్రాథమిక విద్యకు కావలసిన అవసరాలకు తన సహాయ సహకారం అందిస్తానని జనసేన పార్టీ నియోజకర్గ ఐటి కో ఆర్డినేటర్ మునగా వెంకట్ అన్నారు. బాలల దినోత్సవం సంద్భంగా పిడుగురాళ్ల పట్టణంలోని గుంత బడి నందు జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. పిల్లలు ఏం చేస్తున్నారో తల్లి తండ్రులు గమనించాలని, ఫిజికల్ ఎడ్యుకేషన్‌పై పిల్లలకు అవగాహన కల్పించాలని పిడుగురాళ్ల మండల జనసేన పార్టీ అధ్యక్షుడు కామిశెట్టి రమేష్ అన్నారు. అనంతరం ఆటల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

కార్మికులకు మెడికల్ క్యాంపులు
నిర్వహించడం అభినందనీయం

- కమిషనర్ పులి శ్రీనివాసులు

కార్పొరేషన్, నవంబర్ 14 (ఆంధ్రపత్రిక): ప్రజారోగ్యం కోసం నిరంతరం కృషి చేసే కార్మికులకు సిటి డయాబెటిస్ ఫెడరేషన్ మెడికల్ క్యాంప్‌లు నిర్వహించడం అభినందనీయమని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. గురువారం జిఎంసి ప్రధాన కార్యాలయంలో సిటి డయాబెటిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిఎంసి కార్మికులు, ఉద్యోగులకు ఉచిత డయాబెటిక్ స్క్రీనింగ్ పరీక్షల క్యాంప్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ క్యాంప్‌ని ప్రారంభించి మాట్లాడుతూ వరల్డ్ డయాబెటిక్ డే సందర్భంగా సిటి డయాబెటిస్ ఫెడరేషన్, గుంటూరు నగరపాలక సంస్థ కార్మికులు, ఉద్యోగులకు ఉచితంగా డయాబెటిక్ స్క్రీనింగ్ చేపట్టడం అభినందనీయమన్నారు. నగరపాలక సంస్థ ప్రజారోగ్య కార్మికులు నిరంతరం పారిశుధ్య పనుల్లో ఉండడం వలన వారికి పలు అనారోగ్య సమస్యలు వస్తుంటాయన్నారు. కార్మికులు ప్రత్యేకంగా వైద్య పరీక్షలకు వెళ్లడానికి సిద్ధపడడం లేదని, అటువంటి వారిని దృష్టిలో ఉంచుకొని ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సిటి డయాబెటిస్ ఫెడరేషన్, గుంటూరు వారికి జిఎంసి తరుపున ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామన్నారు. గత 3 నెలల కాలంలో జిఎంసి తరుపున కూడా కార్మికులకు మేడికల క్యాంప్‌లు ఏర్పాటు చేస్తున్నామని, త్వరలో ప్రతి నెల క్యాంప్‌లు జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. క్యాంప్ ల్లో జరిగిన వైద్య పరీక్షల మేరకు అవసరమైన వారు తగిన మెడిసిన్స్ తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిటి డయాబెటిస్ ఫెడరేషన్ నుండి డాక్టర్ పద్మావతి, డాక్టర్ కృష్ణమూర్తి, జిఎంసి సిఎంఓహెచ్ డాక్టర్ శోభారాణి, ఎంహెచ్ఓ డాక్టర్ రవిబాబు, మేనేజర్ బాలాజీ బాష, సన్ ఫార్మా మేనేజర్ అజ్మత్ పాల్గొనారు.

సత్తెనపల్లి కస్తూర్బా గాంధీ విద్యాలయంలో..
నెహ్రూ జయంతి-బాలల దినోత్సవం

సత్తెనపల్లి, నవంబర్ 14 (ఆంధ్రపత్రిక): సత్తెనపల్లి కస్తూర్బా గాంధీ విద్యాలయ ంలో భారత ప్రధమ ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ జయంతి, బాలల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సత్తెనపల్లి ప్రభుత్వ ఏరియా వైద్యశాల సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, దక్షిణ భారత హిందీ ప్రచార సభ (మద్రాస్) ఎక్స్ కౌన్సిల్ నెంబర్ ఎస్‌సిఎం సుభాని పాల్గొనని ప్రసంగించారు. విద్యాలయ ప్రిన్సిపల్ ప్రసన్న రాణి ఈ సభకు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రవీణ్ కుమార్ విద్యాలయానికి కావలసిన వంట పాత్రలను, ఇతర వంట సామాగ్రిని డొనేట్ చేస్తున్నట్లు ప్రకటించారు. స్వాతంత్రోద్యమంలో ప్రధానమంత్రిగా దేశానికి నెహ్రూ చేసిన సేవలను డాక్టర్ ప్రవీణ్, సుభానిలు గుర్తు చేశారు. ప్రిన్సిపాల్ ప్రసన్న రాణి మాట్లాడుతూ కస్తూర్బా గాంధీ విద్యాలయానికి కావలసిన భౌతిక వనరులు సమకూర్చటంలో డాక్టర్ ప్రవీణ్ కుమార్, సుభాని చేసిన కృషిని సహాయాన్ని కొనియాడారు. గతంలో పాఠశాలకు ఇన్వర్టర్, మంచి నీటి సౌకర్యం, విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ అందించుటలో సుభాని చేసిన సహాయాన్ని కొనియాడారు. విద్యార్థులకు ఆట, పాటలలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు.

పంచవర్ష ప్రణాళికలు అమలు ద్వారా
దేశాభివృద్ధికి పాటుపడిన నెహ్రూ

సత్తెనపల్లి, నవంబర్ 14 (ఆంధ్రపత్రిక): పంచవర్ష ప్రణాళికలు అమలు ద్వారా దేశాభివృద్ధికి జవహర్ లాల్ నెహ్రూ పాటుబడ్డారని పలువురు నాయకులు పేర్కొన్నారు. సత్తెనపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత దేశ తొలి ప్రధాని పండిట్ నెహ్రూ 135 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి జ్ఞాన్ రాజ్ పాల్, రాష్ట్ర కార్యాదర్శి మాధంశెట్టి వేదాద్రి, సీనియర్ నాయకులు షేక్ చాంద్ బాషా, కొత్త లక్ష్మయ్య, సిద్దేల మోహ నరావు, జెట్టి శేఖర్, బొడ్డేటి రవితేజ, ముప్పాళ్ళ మండల అధ్యక్షులు కోట ఆనంద్, కొరబండి ఆంథోనీ, మస్తాన్ వలి, హైదర్వలి, కోటపాటి సాంబశివరావు, జిల్లెళ్ళ పాల్ రాజ్, మెకానిక్ శివ, సుభాని, పాల్గొన్నారు.

ఉదయం 5.00 గంటలకు సాగర్ హారతి

బాపట్ల ప్రతినిధి, నవంబర్ 14 (ఆంధ్రపత్రిక):కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని ఉదయం 5గంటలకు సాగర హారతి జరుగుతుందని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పేర్కొన్నారు.గురువారం ఆయన మాట్లాడుతూ పౌర్ణమి సందర్భంగా సూర్యలంకకు వచ్చే భక్తులకు, పర్యాటకులకు ప్రత్యేక వసతులు కల్పించడం జరిగిందన్నారు.వేలమంది భక్తులు,మాల ధరించిన స్వాములు తరలి రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి, నాయకులు కార్యకర్తలు పాల్గొనవల్సిందిగా తెలిపారు. జనసేనా అధర్వ్యంలో ఫలహారం, భోజన కార్యమం. సూర్యలంకకు వచ్చే భక్తులకు ఉదయం ఫలహారం, మధ్యాహం భోజన కార్యమం ఏర్పాటు చేయడం జరిగిందని జనసేన బాపట్ల సమన్వయకర్త నామన వెంకట శివాన్నారాయణ తెలిపారు. వేలాదిగా భక్తులు తరలి రావాలని, ఫలహార, భోజన కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

బాలలపై మరింత దృష్టి పెరగాలి

విద్యాదాత రామిరెడ్డి...

నాదెండ్ల, నవంబర్ 14 (ఆంధ్రపత్రిక):జాతికి నిజమైన సంపద బాలలే అని చిరుమామిళ్ల విద్య గ్రామాభివృద్ధి ప్రదాత గోల్కొండ గ్రూప్ సంస్థల చైర్మన్ నడికట్టు రామిరెడ్డి అన్నారు. మండలంలోని చిరుమామిళ్ల కాసు రాఘవమ్మ, బ్రహ్మానందరెడ్డి ప్రాథమిక పాఠశాలలో గురువారం బాలల దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా రామిరెడ్డి మాట్లాడుతూ బాలల అభివృద్ధి వారికి లభించే నాణ్యమైన ఆహారం, ఆరోగ్యం, విద్య, వినోదం కుటుంబ జీవనం వంటి వాటిపై ఆధారపడి ఉంటుంది అన్నారు. అప్పుడే ఉత్తమ పౌర సమాజం నిర్మితం అవుతుందన్నారు. అత్యధిక బాలల జనాభా గల భారతదేశంలో రాజ్యాంగం చట్టాల ద్వారా బాలలకు ప్రత్యేక రక్షణలు కల్పించాలి అన్నారు. అయినప్పటికీ బాలల సర్వతోముఖాభివృద్ధి నేటికీ సవాలు గానే నిలిచింది అన్నారు. నేటి పోటీ ప్రపంచంలో పిల్లలపై ఒత్తిడి, దౌర్జన్యాలు, నిర్లక్ష్యం, అక్రమ రవాణా, వెట్టి చాకిరి లాంటివి ఆందోళన కలిగిస్తున్నాయి అన్నారు. మరొకవైపు సామాజిక మాధ్యమాల సైతం వారి పాలిటశాపంగా మారాయి అన్నారు.కాబట్టే బాలల శారీరిక మానసిక అభివృద్ధికి మరిన్ని చర్యలు చేపట్టవలసిన అవసరం ఉందన్నారు.భారతదేశ అభివృద్ధిలో దూసుకెళ్తున్నప్పటికీ బాలల హక్కుల రక్షణలో ఆశించిన పురోగతి లేదన్నారు. వారి విద్యాభివృద్ధికి కీలకమైన విద్యా హక్కుల చట్టాన్ని తీసుకొచ్చారు. అయినప్పటికీ ఎంతోమంది విద్యకు దూరంగానే ఉన్నారు అన్నారు. దీంతో బాల్య వివాహాలు బాల కార్మికుల వ్యవస్థ వంటివి పెరుగుతున్నాయి అన్నారు. ప్రపంచ ఆకలి సూచిక 20-24 ప్రకారం ఇప్పటికే మనదేశంలో 23.7% పిల్లలు పోషకాహార లోపంతో బాధపడుతున్నారన్నారు. మరోవైపు ఐదేళ్ల లోపు పిల్లలు 35.5% మంది వయసుకు తగ్గ ఎత్తు లేకపోగా, 18.7% మంది ఎత్తుకు తగిన బరువు లేకుండా ఉన్నారన్నారు. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ఐదు ప్రకారం ఎప్పటికీ భారతదేశంలో 23% బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తేలింది అన్నారు. దేశ జనాభాలో 37% బాలలు ఉన్నారన్నారు. వీరందరికీ ఉచిత విద్య, వైద్య సౌకర్యాలు మెరుగుపరచాలి అన్నారు.పిల్లలను పేదరికం నుండి విముక్తి చేయడానికి కుటుంబం సామాజిక భద్రత కార్యక్రమాలపై దృష్టి పెట్టాలన్నారు. పౌష్టికాహార లోపాన్ని అధికమించడానికి మంచి నాణ్యతతో కూడిన మధ్యాహ్న భోజనం అందించాలి అన్నారు. పిల్లలకు ప్రశ్నించే తత్వం, పెంపొందించే విద్యను అందించాల న్నారు. వారి హక్కుల పట్ల ప్రభుత్వం పౌర సమాజం విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. అప్పుడే బాలల సర్వతోముఖాభివృద్ధికి బాటలు పడతాయన్నారు. అనంతరం మీరు పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మహమ్మదులు ప్రధానం చేశారు. విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సచివాలయాలలో ఎన్‌పిడి 3.0 సర్వే ప్రారంభం

సత్తెనపల్లి, నవంబర్ 14 (ఆంధ్రపత్రిక): సత్తెనపల్లి మండలం, ఫణిదం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని సచివాలయ గ్రామాలలో ఎన్‌పిడి3.0 సర్వే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 18 సంవత్సరములు నిండిన వారందరికీ ముఖ్యంగా స్త్రీలలో రొమ్ము క్యాన్సర్, ఓరల్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ వ్యాధులను ఇంటివద్దనే పరీక్షలు నిర్వహించి గుర్తించటం జరుగుతుందని వైద్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమము భట్లూరు గ్రామంలో డాక్టర్ వి. ప్రదీప్, ఫణిదం గ్రామంలో డాక్టర్ కవిత, డాక్టర్ ఎస్.వి.ఎన్ సాయి తేజ రెడ్డి, రామకృష్ణాపురం గ్రామంలో డాక్టర్. పి.గౌతమి ఈ సర్వేను ప్రారంభించారు. ఈ కార్యక్రమంను పర్యవేక్షించడానికి ఫ్యామిలీ డాక్టర్, ప్రోగ్రాం జిల్లా కో-ఆర్డినేటర్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ హనుమకుమార్ ఫణిదం గ్రామానికి వచ్చి సర్వే పరిశీలించి, తగు సూచనలు అందించారు. గ్రామ మాజీ సర్పంచ్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు,తెలుగుదేశం గ్రామ పార్టీ అధ్యక్షులు నిమ్మగడ్డ పూర్ణయ్య,నాయకులు నిమ్మగడ్డ అర్జున్ రావు, కోట కాళిదాసు ,షేక్ ఆదం షఫీ,మదమంచి గోపి, ఏఎన్ఎంలు, సిహెచ్ ఓ లు, ఆశాలు పాల్గొన్నారు.

మంగళగిరిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి

మంగళగిరి, నవంబర్ 14 (ఆంధ్రపత్రిక): మంగళగిరి పట్టణంలో పేద ప్రజలు ఎదుర్కొంటు న్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు, సిపిఎం గుం టూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ ఎస్ చంగయ్య, సిపిఎం పట్టణ కార్యదర్శి వై.కమలాకర్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వివి జవహర్లాల్ మాట్లాడుతూ అన్నారు. ప్రజాపోరు ప్రచార కార్యక్రమంలో భాగంగా సిపిఎం మంగళగిరి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద ధర్నా చేసి, అనంతరం కమిషనర్ ఎస్ ఆలీ భాషకు వినతి పత్రం అందజేశారు. కార్పొరేషన్ కార్యాలయం గేటు వద్ద జరిగిన ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ మంగళగిరి పట్టణంలో అనేక సంవత్సరాలుగా వివిధ ప్రాంతాలలోని భూముల్లో పేదలు ఇల్లు వేసుకొని నివాసం ఉంటున్నారని వారికి వెంటనే పట్టాలు ఇవ్వాలని, ఇళ్ల స్థలం లేని నిరుపేదలు పట్నంలో 6000 మంది ఉన్నారని వారికి ఇళ్ల స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు.ఇంకా అనేక ప్రాంతాల్లో పేద ప్రజలు అనేక సమస్య లు ఎదుర్కొంటున్నారని వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నిత్యవసర వస్తువుల సరుకుల ధరలను రోజురోజుకు పెరుగుతున్నప్పటికీ నియంత్రణ లేని స్థితిలో ప్రభుత్వం ఉందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల పేరుతో విద్యుత్ వినియోగ దారులపై భారాలు వేయడానికి సిద్ధపడుతుందని వాటిని వెంటనే నిలిపివే యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు పి.బాలకృష్ణ, ఎం.పకీరియా, పట్టణ కార్యదర్శి వరకు సభ్యు లు ఎం.బాలాజీ, పట్టణ నాయకులు ఎం.చలపతిరావు, జే.బ్రాహ్మణి, వివిధ ప్రజా సంఘాల నాయకులు టి.శ్రీనివాసరావు, షేక్ జానీ భాష, ఈ. కాటమరాజు, బుజ్జి బాబు, జి.శ్రీనివాసరావు, మీరాబాయి పాల్గొన్నారు.

ప్రజల సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించాలి

ఎమ్మార్వో ఆఫీస్‌లో అర్జీ ఇచ్చిన సిపిఎం పార్టీ సభ్యులు

బెల్లంకొండ, నవంబర్ 14 (ఆంధ్రపత్రిక):సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజా సమస్యల మీద ప్రచారం నిర్వహించి అన్ని మండల కార్యాలయాలు వద్ద ధర్నా నిర్వహించాలని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బెల్లంకొండ ఎమ్మార్వో ఆఫీసులో సీనియర్ అసిస్టెంట్‌కి మెమోరాండం ఇవ్వటం జరిగింది విషయం ఏమనగా కొత్తగా వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కరెంట్ చార్జీలు తగ్గిస్తామని ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చింది కానీ ఈ హామీని నాలుగు నెలల కాలంలోనే తుంగలో తొక్కి రాష్ట్ర ప్రజల మీద 8 వేల కోట్ల రూపాయలు కరెంటు చార్జీల భారం మోపింది అదేవిధంగా విశాఖపట్నం ఉక్కు మీద కేంద్ర ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయకుండా ఊగిసలాట ధోరణిలో ఉంది విశాఖపట్నం ఉక్కు ఫ్యాక్టరీలో కార్మికుల తొలగిస్తున్నారు. సొంతగ నుల కేటాయింపు లేదు అయినా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని ఒక మాట కూడా అనకుండా ఉంది డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి ఉద్యోగాలు వెంటనే కల్పించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తా ఉంది అంతర్జాతీయ స్థాయిలో ముడి చమురు ధరలు తగ్గిన మనదేశంలో మోడీ ప్రభుత్వం తగ్గించకుండా ఇంకా పెంచుతూ ఉంది రైతులకు గిట్టుబాటు ధరలు చట్టం చేయకుండా ఈ దేశ రైతాంగాన్ని కార్పొరేట్ కంపెనీల చేతికి అప్పజెప్పింది ఇటువంటి ప్రజా వ్యతిరేక చర్యలను మానుకోవాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కన్వీనర్ చిన్నంపుల్లారావు, కే.దుర్గారావు ఎం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

గత వైసిపి పాలకుల నిర్లక్ష్యంతోనే రాజానగరం నియోజకవర్గంలో కుంటు పడిన వ్యవసాయం

ఉమ్మడి ప్రభుత్వ హయాంలో వ్యవసాయానికి 43 వేల కోట్లు కేటాయించడం హర్షనీయం-రాజానగరంలో వ్యవసాయ రంగం అభివృద్ధికి తగిన నిధులు కేటాయించాలి-ఉద్యానవన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలి-శాసనసభలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ

అమరావతి/రాజమహేంద్రవరం, నవంబర్ 14 (ఆంధ్రపత్రిక): తూర్పు గోదావరి జిల్లాలో కేవలం వ్యవసాయం మీద మాత్రమే ఆధారపడిన వెనుకబడిన నియోజకవర్గం రాజానగరం అని ఎమ్మెల్యే బత్తుల బలరా మకృష్ణ పేర్కొన్నారు. వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన రాజానగరం నియో జకవర్గంలో వ్యవసాయానికి, ఉద్యానవన పంటల అభివృద్ధికి బడ్జెట్లో తగిన నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. గత వైసిపి ప్రభుత్వ పాల కుల విధ్వంస పాలన వల్ల వ్యవసాయం దారుణంగా కుంటుపడిందని విమర్శించారు. 2014-19 మధ్యకాలంలో ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో ఎరువులు, పురుగు మందులు సబ్సిడీపై అందించే వారని తెలిపారు. పామాయిల్ పంటకు డ్రిప్ సిస్టంను ఉచితంగా అందించే వారన్నారు. మొక్కలను ఉచితంగా పంపిణీ చేసేవారన్నారు. ధాన్యం పండించే రైతులకు యంత్రాలను అన్ని రకాలుగా సబ్సిడీలు పైన, ఉచితంగాను అందించే వారిని బలరామకృష్ణ అన్నారు. ఉద్యానవన పంటలకు, మామిడి జీడి మామిడి తోటలకు ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా సహకారం అందించి.. ఉద్యానవన రైతులకు న్యాయం చేశారన్నారు. కానీ 2019ం24 మధ్య కాలంలో వైసీపీ విధ్వంస పాలనలో వ్యవసాయం అత్యంత దీనస్థితికి చేరే పరిస్థితి ఏర్పడిందని దుయ్యబట్టారు. ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ వ్యవసాయానికి పెద్దపీట వేసి 43 వేల కోట్లు రూపాయలను కేటాయించడాన్ని ఎమ్మెల్యే బలరామకృష్ణ స్వాగతించారు. రాజానగరం నియోజకవర్గంలో వ్యవసాయం రంగాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు బడ్జెట్లో తగిన కేటాయింపులు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లను ఎమ్మెల్యే బలరామకృష్ణ కోరారు.

కె.ఎస్. బ్రహ్మానంద రెడ్డిని పరామర్శించిన కొనకళ్ల నారాయణ రావు

విశాఖపట్నం,నవంబర్14(ఆంధ్రపత్రిక):ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. చైర్మన్ కొనకళ్ల నారాయణ రావు , ప్రమాదమునకు గురి అయి కిమ్స్ ఎన్.ఆర్.ఐ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. జోన్-1 ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.ఎస్. బ్రహ్మానంద రెడ్డి ని పరామర్శించి సంపూర్ణ ఆరోగ్యంతో త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించినారు. తదుపరి మెరుగైన వైద్యమును కల్పించమని కిమ్స్ ఎన్.ఆర్.ఐ. వైద్యులను ఆదేశించినారు. వారితో పాటు జోన్-1 ఇంచార్జి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎ. విజయ కుమార్ , విశాఖపట్నం జిల్లా ప్రజా రవాణా అధికారి బి. అప్పలనాయుడు , విజిలె న్సు , సెక్యూరిటీ ఆఫీసర్ ఐ.వి.వి.పి. దుర్గాప్రసాద్ రు మరియు ఇతర అధికారులు కె. ఎస్. బ్రహ్మానందరెడ్డిని పరామర్శించారు. కె.ఎస్. బ్రహ్మానందరెడ్డికి జరుగుతున్న చికిత్సను ఆర్టీసీ సీని యర్ మెడికల్ ఆఫీసర్ శ్రీమతి వాణి నీలిమ , కిమ్స్ వైద్య అధికారి డాక్టర్ విజయ్ పర్యవేక్షించినారు.

డిసెంబర్ 14న జాతీయ లోక్ అదాలత్

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ శ్రీమతి గంధం సునీత ..

రాజమహేంద్రవరం, నవంబర్ 14 (ఆంధ్రపత్రిక): డిసెంబర్ 14వ తేదీన జరగనున్న జాతీయ లోక్ అదాలత్ నందు అధిక మొత్తంలో సివిల్ కేసులు, రాజీయోగ్యమైన క్రిమినల్ కేసులు, మోటారు వాహనాల యాక్సిడెంట్, చెక్ బౌన్స్ కేసులు, రాజీ పడదగిన అన్ని ఇతర కేసులను గుర్తించి వాటిని అధిక సంఖ్యలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ గంధం సునీత వివరించారు. గురువారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ గంధం సునీత మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే. ప్రకాష బాబులు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా లోని పోలీసు అధికార్లతో , రాజమహేంద్రవరం పరిధిలోని పబ్లిక్ ప్రాసిక్యూటర్, అదనపు పబ్లిక్ ప్రాసక్యూటర్లు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు సమావేశమయ్యారు. ఈ సమావేశం లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ గంధం సునీత మాట్లాడుతూ డిసెంబర్ 14వ తేదీన జరగనున్న జాతీయ లోక్ అదాలత్ నందు అధిక మొత్తంలో సివిల్ కేసులు, రాజీయోగ్యమైన క్రిమినల్ కేసులు, మోటారు వాహనాల యాక్సిడెంట్, చెక్ బౌన్స్ కేసులు, రాజీ పడదగిన అన్ని ఇతర కేసులను గుర్తించి వాటిని అధిక సంఖ్యలో పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. ఈ మేరకు పెండింగ్ లో ఉన్న అన్ని కేసులను గుర్తించి ఆ జాబితాను జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు అందజేయాలన్నారు.ఈ సమావేశాలలో తూర్పు గోదావరి జిల్లా అదనపు ఎస్.పి. ఏ.వి.సుబ్బరాజు , కాకినాడ జిల్లా అధనపు ఎస్.పి. ఎమ్.జె.వి. భాస్కర్ రావు , రామచంద్రాపురం సబ్ డివిజనాల్ పోలీసు ఆఫీసర్ బి.రామ కృష్ణ , రాజమహేంద్రవరం పరిధిలోని పబ్లిక్ ప్రాసిక్యూటర్, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు ,ట్రాఫిక్ పోలీసు అధికార్లు పాల్గొన్నారు..

హుకుంపేట సావిత్రి నగర్ నుంచి బాలాజీ పేట వరకూ ఆక్రమణల తొలగింపు కై విస్తృత స్థాయిలో పరిశీలన

ఆవ కెనాల్ లో డి సిల్టేషన్ పనుల పరిశీలన -క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించి డ్రైయిన్స్ , రహదారుల ఆక్రమణలు తొలగించాలి-కలెక్టర్ పి ప్రశాంతి

రాజమహేంద్రవరం, నవంబర్ 14 (ఆంధ్రపత్రిక): గ్రామీణ ప్రాంతాలలో డ్రెయిన్స్, రహదారులు, అంతర్గత రహదారుల పై ఉన్న ఆక్రమణలని తొలగించే కార్యక్రమాన్నీ తక్షణం చేపట్టి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి ఆదేశించారు. గురువారం సాయంత్రం హుకుంపేట, బాలాజి పేట ప్రాంతాల్లో కలెక్టర్ పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, ఆవ డ్రెయిన్ పరిధిలోని 6.39 ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణ కు గురి కావడం గుర్తించామన్నారు. ప్రతి సారి భారీ వర్షాలు, వరదలు తదితర ప్రకృతి విపత్తుల సమయంలో రాజమహేంద్రవరం నగరం, చుట్టూ పక్కల గ్రామాలు ముంపుకు గురి కావడం జరుగుతోందనీ పేర్కొన్నారు. ముంపు సమస్య నివారణ చర్యలలో భాగంగా అక్రణలను తొలగించడం, డ్రెయిన్స్ క్రమబద్ధీకరణ, సిల్ట్ తొలగింపు తదితర పనులనుఇప్పటికే చేపట్టడం జరిగిందన్నారు. గతంలో ఈ ప్రాంతంలో పర్యటించి పలువురికి నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించి చేపట్టిన అనధికార కట్టడాలను తొలగించడం జరుగుతోందని అన్నారు. ఆవ చానల్ కి చెందిన డ్రెయిన్ ఆక్రమణలు విషయంలో అధికారులు క్షేత్ర స్థాయిలో మరోదఫా సమన్వయ శాఖల అధికారులతో పర్యటించి ఆక్రమణల నిర్ధారణ చేయాలన్నారు. టింబర్ డిపో, సిద్ధార్థ స్కూల్ ప్రాంతం, బాలాజి పేట ప్రాంతాల్లో విస్తృత స్థాయిలో కలక్టర్ పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా సిద్ధార్థ స్కూలుకు చెందిన భవనాలను 21 అడుగులు వెనక్కు తరలించి విషయం అధికారులు కలెక్టరు దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలియచేశారు. రానున్న రోజుల్లో గ్రామాల్లో డ్రైనేజీ, రహదారుల ఆక్రమణ పై దృష్టి పెట్టడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ పర్యటనలో కలక్టర్ వెంట రూరల్ ఎంపిడిఓ డి శ్రీనివాస్ రావు, రాజమహేంద్రవరం రూరల్ తహసీల్దార్ కుమార్ , ఇన్చార్జి జిల్లా గ్రామ పంచాయతీ అధికారి ఎమ్. నాగలత, తదితరులు పాల్గొన్నారు.

దామెర్ల ఆర్ట్ గ్యాలరీకి కేటాయించిన కోటి రూపాయలను వెంటనే విడుదల చేయాలి

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి

రాజమహేంద్రవరం, నవంబర్ 14 (ఆంధ్రపత్రిక): రాజమహేంద్రవరం గోకవరం బస్టాండ్ సబ్ కలెక్టర్ ఆఫీస్ వద్ద ఉన్న దామెర్ల రామారావు ఆర్ట్ గ్యాలరీకి కేటాయించిన కోటి రూపాయలను వెంటనే విడుదల చేసి దాని ద్వారా దామెర్ల రామారావు ఆర్ట్ గ్యాలరీని వెంటనే అభివృద్ధిపరిచి కళా ప్రియు లకు, విద్యార్థులకు, ప్రజలకు అందుబాటులోనికి తీసుకురావాలని తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి డిమాండ్ చేశారు. టీకే ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభి మానులు మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు కలిసి దామెర్ల రామా రావు ఆర్ట్ గ్యాలరీ ముందు గురువారం ఉదయం 11 గంటలకు ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ టికే విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ రాజ మహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ గత కమిషనర్ గారు దామెర్ల రామారావు ఆర్ట్ గ్యాలరీ కి కోటి రూపాయలు శాంక్షన్ చేయడం జరిగిందని కానీ ఆ నిధులు విడుదల చేయకపోవడంతో ఆర్ట్ గ్యాలరీ నిర్వహణ కష్టసాధ్యమైందని కావున ప్రభుత్వం మరియు మున్సిపల్ అధికారులు వెంటనే ఆ నిధులను విడుదల చేసి తక్షణమే దామెర్ల రామారావు ఆర్ట్ గ్యాలరీ ని అభివృద్ధిపరిచి ప్రజలకు మరియు విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు మార్టిన్ లూథర్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మోత శారద, డాక్టర్ వడియార్, పిసిసి మెంబర్ అబ్దుల్లా షరీఫ్, చింత వెంకటేశ్వరరావు, కిషోర్ కుమార్ జైన్, కాటం రవి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బిల్డర్ బాబి, కొండ శ్రీను మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నాయకరుకు అభినందనలు తెలిపిన కొట్టు బాబ్జి

మొగల్తూరు, నవంబర్ 14 (ఆంధ్రపత్రిక): ఆంధ్రప్రదేశ్ విప్. సభ్యుడు గా నరసాపురం జనసేన పార్టీ శాసనసభ్యుడు బొమ్మిడి నాయకర్ ఎంపిక కావడం పట్ల పసలదీవి గ్రామ సర్పంచ్ కొట్టు రామాంజనేయులు కుమారుడు, జనసేన పార్టీ యువజన సంఘ నాయకుడు కొట్టు బాబ్జి శుభాకాంక్షలు తెలిపారు. విప్ సభ్యుడుగా బొమ్మిడి నాయకర్ ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీలో మంచి పేరు ప్రఖ్యాతలు సాధించాలని బాబ్జి ఆకాంక్షించారు.

భారతదేశ మొట్టమొదటి ప్రధాని పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి

మునగపాక, నవంబర్ 14 (ఆంధ్రపత్రిక): భారతదేశపు మొట్టమొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలను నాగులపల్లి ప్రభుత్వ పాఠశాలలో గురువారం ఘనంగా జరిగాయి. ఎలమంచిలి నియోజక వర్గ సమన్వయకర్త శ్రీ తనకాల అనంతరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు పొలమరశెట్టి ఆదిమూర్తి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులుగా తీర్చిదిద్ది వారికి బంగారు భవిష్యత్తును ఇచ్చి నవ నిర్మాణ ధాతలుగా సమాజానికి సేవలందించేటట్టు మన రాష్ట్రానికి, దేశానికి ఆదర్శంగా తీర్చి దిద్దాలని ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సుబ్బన్న, మండల కాంగ్రెస్ నాయకులు కాండ్రేగుల సంజీవరావు, స్థానిక కాంగ్రెస్ నాయకులు గ్రామ పెద్దలు గవర్నమెంట్ స్కూల్లో చిన్నారులను కలిసి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

వేడుకగా జిల్లా స్థాయి బాలల దినోత్సవం

లక్ష్యం ఉంటే తప్పక విజయం సాధ్యం: జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత

అంగన్వాడీ కేంద్రాల ద్వారా మంచి పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత మనందరిపై ఉంది: కలెక్టర్ పి. ప్రశాంతి

రాజమహేంద్రవరం, నవంబర్ 14 (ఆంధ్రపత్రిక): బాలల దినోత్సవ వేడుక గురువారం స్థానిక శ్రీ వెంకటేశ ఆనం కళా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న కారణంగా ప్రజాప్రతినిధులకు కొన్ని అంశాలు ఉండడంతో ఈ వేడుకలో రాజకీయ నాయకులు, ప్రజా ప్రతి నిధులు ఎవరు హాజరు కాలేదు. దీంతో ఎలాంటి సుదీర్ఘ ప్రసంగాలు లేకుండా కేవలం అధికారులతో ఎంతో హుం దాగా బాలల దినోత్సవం జరిగిందనే చెప్పాలి. ఈ కార్యక్రమంలోజిల్లా ప్రధా న న్యాయమూర్తి గంధం సునీత, జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి లు పాల్గొని చిన్నారుల భవిష్యత్తును ఆంకాక్షిస్తూ ఎంతో విలువైన సందేశాన్ని ఇచ్చారు.

ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించడానికి కలలను సాకారం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత పిలుపు నిచ్చారు. గురువారం ఉదయం స్థానిక శ్రీ వేంకటేశ్వర ఆనం కళా కేంద్రం లో నిర్వహించిన జిల్లా స్థాయి బాలల దినోత్సవం వేడుకలలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత , జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి , జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, డి ఎల్ ఎస్ ఎ కార్యదర్శి ప్రకాష్ బాబు లు ముఖ్యఅతిథులుగా పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు బాల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి గంధం సునీత మాట్లాడుతూ, నేనూ ప్రభుత్వ పాఠశాలలోనే విద్యాభ్యాసం చేసి నేడు ఉన్నతమైన స్థానానికి చేరుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వ స్కూల్స్ పై చదివితే మంచి అవకాశాలు రావనే అపోహలను తొలగించే క్రమంలో ప్రభుత్వ పాఠశాల లో జరిగిన కార్యక్రమంలో పాల్గొని సమాజానికి ఒక సందేశం ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ వారు అనుకున్న లక్ష్య సాధనలో వాటిని సాధించే దిశగా అడుగులు వేయాలని పిలుపు నిచ్చారు. తెలుగు మీడియం, ఇంగ్లీష్ మీడియం అనే విధానంలో ఉన్నత లక్ష్యాలను సాధించడం ఆధారపడి ఉండదని, లక్ష్య సాధన ద్వారా మాత్రమే ఉన్నత స్థాయికి చేరుకోవడం సాధ్యం అవుతుందని ప్రధాన న్యాయమూర్తి పేర్కొన్నారు. పిల్లలు కోసం తల్లితండ్రులు ఎంతో కష్టాలను ఓర్చి స్కూల్ కి పంపడం జరుగుతుందని, ఉపాధ్యాయుల, తల్లి తండ్రుల పేరు నిలిపేలా ఇష్టంతో కూడి కష్టపడి విద్యను అభ్యసించారు. విద్య తో పా టు క్రీడలు కూడా తగిన మేర ప్రాధాన్యతా ఇవ్వాలని పేర్కొన్నారు. మనం నిర్వర్తించే విధుల పట్ల క్రమశిక్షణ, నిబద్దత కలిగి ఉండాలన్నారు. మరొ కసారి మీతో సమయం గడపడం కోసం రావడం జరుగుతుందని, బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియ చేస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి గంధం సునీత పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి భవిష్యత్తు పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, అప్పుడే వారు అనుకున్న లక్ష్యాలను సాధించగలుగుతారన్నారు. విద్యార్థులు విద్య పట్ల దృష్టి కేంద్రీకరించడం, శ్రద్ధ శక్తులు కలిగి ఉండడం వల్ల అట్టి విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకుంటారని ఆమె అన్నారు. ఉదాహరణకు జాన్ చాంద్ హాకీ క్రీడల్లో, సచిన్ టెండుల్కర్ బ్యాట్మెంటన్ గా తమ జీవితంలో నిరంతర సాధన చేయటం వలన వారు ఎంచుకున్న క్రీడలలో నైపుణ్యం సాధించగలిగి ప్రపంచ క్రీడాకారులుగా గుర్తింపు పొందారని ఆమె గుర్తు చేశారు. బాలలు ఎప్పుడు క్రమశిక్షణ కలిగి మంచి విషయకు దగ్గరగాను, చెడు విషయాలకు దూరంగాను ఉండే విధంగా అలవాట్లని అలవర్చుకోవాలని ఆమె హితవు పలికారు. విద్యార్థులు ఎల్లవేళలా మంచి విషయాలను మాత్ర మే అలవర్చుకోవాలని ఆమె అన్నారు. మన జీవితంలో చదువుకున్న చదువులలో ముఖ్యంగా 10వ తరగతి దశలో వచ్చిన మార్కుల ప్రాధాన్యతనే ఆ విద్యార్థి యొక్క ప్రతిభా పాటవాలు అంచనా వేయవచ్చని ఆమె అన్నారు. గడిచిపోయిన కాలం ఎన్నటికీ తిరిగిరాదని, వర్తమాన కాలాన్ని సద్వినియోగం చేసుకునే దిశగా విద్యార్థులు అడుగులు వేయాలని అని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యార్థులు కాలాన్ని వృధా చేయకూడదని, గడిచిన కాలం తిరిగి రాదని, ఉన్న కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపు ఇవ్వడం జరిగింది. విద్యార్థి దశ నుంచే లక్ష్యాలను మనం నిర్దేశించుకుని వాటిని అధిగమిస్తే ఆయా రంగాల్లో విజయం సాధించగలుగుతామని ఆమె అన్నారు. పిల్లల నడవడిక, మంచి చెడుల గురించి అవగాహన కల్పించడం లో ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ లో పనిచేస్తున్న అంగన్వాడీ ఉపాధ్యాయుల, కార్యకర్తలు ప్రధాన భూమిక పోషించాల్సి ఉంటుందని, చిన్న వయస్సులో మీ వద్ద ప్రతిరోజూ కనీసం 4 నుంచి 5 గంటల సమయం అక్కడే ఉంటారని కలెక్టర్ పి.ప్రశాంతి పేర్కొన్నారు. తల్లితండ్రులపై ఎంత బాధ్యత ఉందో అంతే బాధ్యత మనందరిపై కూడా ఉందన్నారు. ప్రధాన న్యాయమూర్తి గారు పేర్కొన్నట్లు బిందూ అనే అంగన్వాడీ టీచర్ కేంద్రం నిర్వహణా, పిల్లల పట్ల చూపుతున్న శ్రద్ధ వలన చిన్నారులు తల్లితండ్రులు మిగతా ప్రభుత్వ స్కూల్స్ తరహాలో అన్ని సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. మనం విధులు నిర్వహించే క్రమంలో చూపే శ్రద్ధ, ఇలాంటి ఘటనలు నిదర్శనం అన్నారు. మంచి పౌరులుగా, సమాజం పట్ల, తల్లితండ్రుల పట్ల, గురువుల పట్ల గౌరవ మర్యాదలతో వ్యవహరించి మంచి పౌరులుగా సమాజం కోసం పాటు పడాలన్నారు. డి ఎల్ ఎస్ ఎ కార్యదర్శి కె ప్రకాష్ బాబు మాట్లాడుతూ, పిల్లలు క్రమ శిక్షణతో ఉండి తమ భవిష్యత్తుని తామే నిర్ణయించు కొవాలన్నారు. పెద్దల పట్ల గౌరవం, సమాజం పట్లబాధ్యత బాధ్యత కలిగి ఉంటే మంచి పౌరులుగా ఉండే అవకాశం ఉందన్నారు. చదువుపట్ల విధేయత కలిగిఉన్న వారు పరిశీలనాత్మక దోరణి వల్ల తప్పకుండా ఉన్నత లక్ష్యాలను సాధించగలుగుతారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డి ఎల్ ఎస్ ఎ కార్యదర్శి కె ప్రకాష్ బాబు, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్, కె.విజయ కుమారి, జిల్లా విద్యాశాఖ అధికారి కె.వాసుదేవ రావు , జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కె.ఎన్ జ్యోతి, ఏపీ ఎస్సీ పిఆర్ మెంబర్, ఆదిలక్ష్మి, సిడబ్ల్యుసి చైర్ పర్సన్, పి సూర్య ప్రభావతి, డి సి పి ఓ, సి. రాజకుమార్, సిడబ్ల్యు సి మెంబర్ మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పోసాని కృష్ణమురళిపై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలి: ఆడారి మంజు

మునగపాక, నవంబర్ 14, (ఆంధ్రపత్రిక): మునగపాక మండలం తిమ్మరాజుపేట గ్రామ నివాసి, అనకాపల్లి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు మునగపాక మండల పోలీస్ స్టేషన్లో పోసాని కృష్ణ మురళి పై చర్యలు తీసుకోవాలని గురువారం ఫిర్యాదు చేశారు. బుదవారం పోసాని కృష్ణమురళి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు నాయుడుని, ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ ని, మంత్రి వర్యులు నారా లోకేష్ ను దుర్భాస లాడారని, పోసాని కృష్ణమురళి పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళా రాష్ట్ర నాయకురాలు నారాయణమ్మ, రేబాక మాలతి, వెంకటలక్ష్మి, బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భీమరశెట్టి శ్రీనివాస్ రావు, తెలుగు రైతు రాష్ట్ర నాయకులు దాడి ముసలి నాయుడు, కడియం అనురాధ, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం

అచ్యుతాపురం, నవంబర్ 14, ఆంధ్రపత్రిక: మండలంలో స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వాడపాలెంలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి.ఎస్తేరురాణి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం, 14 నవంబర్ను బాలల దినోత్సవంగా జరుపుకుంటారని, దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూకు పిల్లలంటే చాలా ఇష్టం అని, దాంతో ఆయన పుట్టినరోజు సందర్భంగా బాలల దినోత్సవం జరుపుకుంటారని, పిల్లలే దేశ భవిష్యత్తు అని ఆయన నమ్మాడని, పిల్లలు పూర్తిగా వికసించటానికి సంరక్షణ, పోషణ అవసరమయ్యే మొగ్గల వంటివారని ఆయన తరచుగా చెబుతూ ఉండేవారని ఆమె అన్నారు. ఈ సందర్భంగా సిహెచ్ జాషువా నెహ్రు వేషధారణలో అలరించాడు. ఈ కార్యక్రమంలో సహో పాధ్యాయురాలు ఏ.నూకలక్ష్మి, స్కూల్ కమిటీ చైర్మన్ వి.పుష్పలత పాల్గొన్నారు.

ప్రజలకు భద్రత ఏదీ?

(మొదటిపేజీ తరువాయి)

ఆరోపించారు వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి. కూటమి ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల భద్రతను పక్కన పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు.వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి ట్విట్టర్ వేదికగా..'రాష్ట్రంలో పోలీసుల ప్రాధాన్యతలు మారిపోయాయి. మహిళలపై అఘాయిత్యాలు, సైబర్ నేరాలు పెరు గుతున్నా వాటి నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఏపీ పోలీసులు తమ వనరులను టీడీపీ రాజకీయ ఎజెండాకు మళ్లిస్తున్నారు. 680 మంది వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా కార్యకర్తలకు నోటీసులు అందించారు. 147 కేసులు నమోదు చేసి, 49 మందిని అరెస్టు చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల భద్రతను పక్కన పెట్టారు' అని ఘాటు విమర్శలు చేశారు.

మీకూ,మాకూ తేడా లేదు..

అమరావతి,నవంబర్ 14 (ఆంధ్రపత్రిక): వైకాపా అధ్యక్షుడు జగన్ ను ఉద్దేశించి ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో కాంగ్రెస్‌పై జగన్ చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు.ఓట్ షేర్ తక్కువని.. కాంగ్రెస్‌కు అస్థి త్వమే లేదన్నారని.. 38 శాతం ఓట్ షేర్ వచ్చినా వైకాపా సభ్యులు అసెంబ్లీకి ఎందుకు వెళ్లడం లేదని షర్మిల నిలదీశారు."అసెంబ్లీకి వెళ్లనప్పుడు మీకూ, మాకూ తేడా లేదు. ఇప్పుడు ఎన్నికలకు వెళ్లండి.. ఎవరు ఇన్‌సిగ్నిఫికెంటో తెలుస్తుంది. ప్రజలు మీకు ఓట్లేసింది.. ఇంట్లో కూర్చోవడానికి కా దు. ప్రతిపక్షం కాకపోయినా 11 మంది ప్రజాపక్షం అనిపించుకోండి. ఇప్పటికీ అసెంబ్లీకి వెళ్లే ధైర్యం లేకుంటే రాజీనామాలు చేయండి" అని షర్మిల డిమాండ్ చేశారు.బుధవారం జగన్ నిర్వహించిన మీడియా సమావేశంలో అసెంబ్లీకి వెళ్లకపోతే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలన్న షర్మిల డిమా ండు విలేకరులు ప్రస్తావించగా.. 'నా సోదరి గురించి ఇక్కడ మాట్లాడొద్దు.. వారికి 1.7% ఓట్ షేర్ మాత్రమే ఉంది. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు అస్థిత్వమే లేదు. వారి గురించి మాట్లాడాల్సిన అవసరం లేదు' అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో షర్మిల స్పందించారు.

డిప్యూటీ స్పీకర్‌గా రఘురామ బాధ్యతలు

(మొదటిపేజీ తరువాయి)

సందర్భంగా రఘు రామను చంద్రబాబు, పవన్, అయ్యన్నపాత్రుడు అభినందించారు. అనంతరం తెదేపా,జనసేన, భాజపా ఎమ్మెల్యేలు స్పీకర్ స్థానం వద్దకు వెళ్లి ఆయనకు అభినందనలు తెలిపారు.

విజయనగరం ఎమ్మెల్సీ ఉపఎన్నిక..

(మొదటిపేజీ తరువాయి)

రద్దు చేస్తూ ఈ మేరకు ఈసీ ఆదేశాలు జారీ చేసింది.ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజుపై మండలి ఛైర్మన్ అనర్హత వేటు వేశారు. మండలి ఛైర్మన్ నిర్ణయాన్ని రఘురాజు హైకోర్టులో సవాల్ చేశారు. మండలి ఛైర్మన్ నిర్ణయాన్ని తప్పుబట్టిన ఉన్నత న్యాయస్థానం.. అనర్హత వేటు చెల్లదని తీర్పు ఇచ్చింది. అతను ఎమ్మెల్సీగా కొనసాగొచ్చని తీర్పు ఇచ్చింది. దీంతో ఉపఎన్నిక నోటిఫికేషన్‌ను రద్దు చేస్తున్నట్టు ఈసీ ప్రకటించింది.

జీడిమామిడికు చాలా విలువ

అమరావతి,నవంబరు 14 (ఆంధ్రపత్రిక): జీడిమామిడి మద్దతు ధర ప్రకటించడానికి మా వంతు కృషి చేస్తున్నామని అసెంబ్లీలో వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. జీడిమామిడి మద్దతు ధర కోసం కేంద్రానికి లేఖ రాశానని, జీడిమామిడి పండుకు చాలా విలువ ఉందన్నారు. బైప్రోడక్టుగా చాలా ఆదాయం ఇస్తుంది. కొబ్బరి చెట్ల కోసం గత ఐదేళ్ళలో వైకాపా ప్రభుత్వం ఒక్క పైసా కూడా ఖర్చు చేయలేదు. మేం కొత్త చెట్లు ఇస్తాం లాభసాటిగా తయారు చేస్తాం అని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. ఉద్దానం ప్రాంతంలో ఒక కోకోనట్ పార్కు కావాలని అడిగారు. పూర్తి పరిశీలన చేసి నిర్ణయిస్తామని ఆయన అన్నారు. జీడిమామిడి బోర్డు గురించి సీఎం, కేంద్రమంత్రి దృష్టిలో పెట్టారు. శ్రీకాకుళంలో జీడిమామిడి బోర్డు పెడతామన్నారు. ఏపీ అసెంబ్లీ సమా వేశాలలో కొన్ని కీలకమైన చట్ట సవరణలపై శాసనసభలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బిల్లులను ప్రవేశపెట్టింది. పంచాయితీరాజ్ చట్ట సవరణ బిల్లు 2024తోసహా మున్సిపల్ చట్టాల సవరణ బిల్లు 2024ను ప్రభుత్వం శాసనసభకు సమర్పించింది. వీటితోపాటు ఏపీ ఉద్యోగుల పదవి విరమణ వయస్సు, క్రమబద్ధీకరణ చట్ట సవరణ బిల్లులను ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. అయితే.. ఈ నేపథ్యంలోనే జీడిమామిడి బోర్డు పెట్టాలని సభ్యులు కోరడంతో.. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. గత ఐదేళ్ళుగా ఏ శాఖ చూసినా ఏమున్నది అన్నట్టుగా తయారైంది. అయితే జీడిమామిడి రైతులకు న్యాయం చేస్తామని అన్నారు.

నా తల్లిని తిట్టినోళ్లను వదిలేయాలా?

(మొదటిపేజీ తరువాయి)

జగన్..అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాకుండా పారిపోయారంటూ మంత్రి డోలా ఎద్దేవా చేశారు. మంత్రి డోలా వ్యాఖ్యలపై వైసీపీ సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. 2014 19 మధ్య నాటి ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు పారిపోలేదా? అంటూ టీడీపీ సభ్యులను వైసీపీ సభ్యులు నిలదీశారు. దీంతో వైసీపీ ఎమ్మెల్సీల వ్యాఖ్యలపై ఐటీ, విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ మండి పడ్డారు. గత ప్రభుత్వంపై చంద్రబాబు రెండేళ్లు సభలో ఉండి పోరాడిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తన తల్లిని అవమానించడంతోనే సభను నుంచి ఆయన చాలెంజ్ చేసి వెళ్లిపోయాం న్నారు. అయినా చంద్రబాబు అసెంబ్లీకి రాకున్నా.. తమ పార్టీ ఎమ్మెల్యేలు వచ్చారన్నారు. వైసీపీ ఎమ్మెల్యేలు సభకు ఎందుకు రావడం లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ వెంటనే ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ జోక్యం చేసుకున్నారు. తల్లిని అవమానించిన వారిని తాము ప్రోత్సహించమని స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో వారికి టికెట్లు ఇస్తే.. ప్రోత్సహించినట్లు కాదా? అని బొత్స సత్యనారాయణను ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ ప్రశ్నించారు.

మళ్లీ బాంబు బెదిరింపులు

(మొదటిపేజీ తరువాయి)

మహమ్మద్ అనే ప్రయాణికుడు విమానంలో పేలుడు పదార్థాలను తీసుకెళ్తున్నట్లు సదరు కాలర్ హెచ్చరించాడు. బెదిరింపు కాల్‌తో అప్రమత్తమైన సీఐఎస్‌ఎఫ్ వెంటనే సహార్ పోలీసులను అప్రమత్తం చేసింది. రంగంలోకి దిగిన పోలీసులు విమానాశ్రయం ఆవరణలో భద్రతా చర్యలను కట్టుదిట్టం చేశారు. ఎయిర్‌పోర్ట్‌లో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. ఈ ఘటనతో ముంబై ఎయిర్‌పోర్ట్‌లో తీవ్ర కలకలం సృష్టించింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

మోదీకి మరో అత్యున్నత పురస్కారం

(మొదటిపేజీ తరువాయి)

తెలిపింది. ఇరు దేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేయడానికి మోదీ విశేష కృషి చేశారని కొనియాడింది.వచ్చేవారం గయానాలో జరిగే ఇండియా-కరికోమ్ సదస్సులో ఆ అవార్డును ప్రదానం చేయనున్నట్లు వెల్లడించింది. నవంబరు 19 నుంచి 21 మధ్య ఈ సదస్సు జరగనుంది. "2021 ఫిబ్రవరిన ప్రధాని మోదీ డొమినికాకు 70వేల కొవిడ్ వ్యాక్సిన్ డోసులను పంపించారు. ఆ అపురూప కానుక వల్ల మేం మా పొరుగు దేశాలకు అండగా నిలవగలిగాం. అంతేకాదు.. ప్రధాని మోదీ నేతృత్వంలో ఆరోగ్యం, విద్య, ఐటీ రంగంలో భారత్ మాకు మద్దతు అందిస్తోంది. భారత్ మాకు గొప్ప భాగస్వామి. అందుకే ఆ దేశ ప్రధానిని మా అత్యున్నత పురస్కారంతో సత్కరించాలని నిర్ణయించాం" అని డొమినికా ప్రధాని కార్యాలయం వెల్లడించింది.

ఢిల్లీని కమ్మేసిన పొగ

(మొదటిపేజీ తరువాయి)

9 గంటలకూ కూడా సూర్యుడు కనిపించని పరిస్థితి ఉందంటే అక్కడ పరిస్థితులు ఏలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ప్రకారం.. ఆనంద్ విహార్ ప్రాంతంలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 473గా నమోదైంది. గురువారం ఉదయం రాజధాని ప్రాంతాన్ని దట్టమైన పొగ మంచు కమ్మే సింది. ఫలితంగా విజిబిలిటీ సున్నాకి పడిపోయి ంది. రోడ్లపై వాహనాలు కనిపించని పరిస్థితి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులుపడ్డారు. ఉద యం 9 గంటల సమయంలోనూ సూర్యుడు కనిపించని పరిస్థితి. విజిబిలిటీ జీరోకు పడిపోవడంతో విమాన, రైళ్ల రాకపోకలపై తీవ్ర ప్రభావం పడిం ది. ఢిల్లీలోని ఇందిరా గాంధీ ఇంటర్నేషన్ ఎయిర్ పోర్ట్‌కు రాకపోకలు సాగించే సుమారు 300కి పైగా విమానాలు ఆలస్యంగా నడుస్తున్నట్లు ఫ్లైట్ రాడార్ 24 సంస్థ తెలిపింది. మరికొన్నింటిని దారి మళ్లించినట్లు పేర్కొంది. మొత్తం ఢిల్లీకి రావాల్సిన 115 విమానాలు, రాజధాని నుంచి బయ లుదేరాల్సిన 226 విమాన సర్వీసులు ఆలస్యంగా నడుస్తున్నట్లు ఫ్లైట్ రాడార్ 24 సంస్థ తెలిపింది. సగటున 17 నుంచి 54 నిమిషాలు ఆలస్యంగా విమానాలు నడుస్తున్నట్లు వెల్లడించింది. మరోవైపు ఈ పొగమంచు రైళ్ల రాకపోలకపై కూడా తీవ్ర ప్రభావం చూపుతోంది.

రుషికొండపై వాడీవేడిగా చర్చ

అమరావతి, నవంబర్ 14 (ఆంధ్రపత్రిక): ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు మూడో రోజు గురువారం ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యాయి. ప్రశ్నోత్తరాల సమయం కొనసాగుతోంది. ఈ సందర్భంగా విశాఖలో రుషికొండపై నిర్మించిన ప్యాలెస్‌పై అసెంబ్లీలో వాడి వేడిగా చర్చ జరిగింది. ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ.. రుషికొండపై నిర్మాణాలకు రూ. 409 కోట్లు కేటాయించారని, ఈ నిర్మాణాలు జగన్ విధ్వంసానికి పరాకాష్ట అని అన్నారు. అక్కడకు ఎవరిని వెళ్లనీవ్వకుండా అడ్డుకున్నారని, మేము ఆర్టీఐ చట్టం కింద దరఖాస్తు చేస్తే అతి కష్టం మీద నెల తరువాత సమాధానం వచ్చిందన్నారు. రుషికొండ రిసార్ట్స్‌ను జగన్ కావాలనే డిస్ట్రక్షన్ ప్రారంభించారని, రిసార్ట్‌లను కూల్చేసి ఏమి కడుతున్నారో కూడా ఎవరికీ చెప్పలేదని విష్ణుకుమార్ రాజు ఆరోపించారు. ఒక నియంత పాలనలో అధికారులు వ్యవహరించిన తీరుపై కూడా అభ్యంతరాలు ఉన్నాయన్నారు. 1 లక్ష 40 వేల చదరపు అడుగులు నిర్మాణాలు చేసారని, దీనికి మాత్రం 451 కోట్లు రూపాయలు నిధులు శాంక్షన్ చేసారన్నారు. చదరపు అడుగు నిర్మాణానికి 28 వేల 096 రూపాయలు ఖర్చు అయిందని, ఇంత ఖర్చు పెట్టీ పేదలకు, పెద్దలకు పోరాటం అని పేర్కొంటూ జగన్ బిల్డ్ అప్ ఇచ్చారని ఎద్దేవా చేశారు. రూ. 409 కోట్ల వ్యయం చేస్తే 22 వేల 743 మందికి పేదలకు ఇల్లు కట్టవచ్చునని అన్నారు. నిర్మాణాలకు ఖర్చు చదరపు అడుగు 24 వేల రూపాయలకు నిర్మించారని, ఫర్నిచర్ ఖరీదు రూ. 22 కోట్లు వ్యయం చేశారన్నారు. ముందు టూరిజం రిసార్ట్ అని చెప్పి ఆ తరువాత జీవో ఇచ్చారని అన్నారు. ముఖ్యమంత్రికి క్యాంప్ ఆఫీస్‌ను వెతికేందుకు ఒక కమిటీ వేసి రుషికొండ ప్యాలెస్‌ను సిఎంకు కేటాయించాలని కమిటీ సిఫార్సు చేసిందని, బాత్ రూంలో కమ్ ఓట్ ఖరీదు రూ. 16 లక్షలు అంట అని విష్ణుకుమార్ రాజు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఆయన కమ్ ఓట్‌కు రూ.11 లక్షలు ఖర్చు అయిందని, ఈ కమ్ ఓట్‌లో స్పెషాలిటీ ఏమిటి అని అడిగితే ఆటో వాషింగ్ అని చెప్పారని, నాప్‌కిన్ వాడాల్సిన అవసరం లేదు అని చెప్పారని విష్ణుకుమార్ రాజు అన్నారు. స్నానం చేసేటప్పుడు 3 వే మిక్సింగ్ షవర్ ఖరీదు 4 లక్షల 3 వేల రూపాయలని, మెయిన్ డోర్ ఖరీదు రూ. 24 లక్షలు, డోర్‌కు ఉండే గ్రిల్ రూ. 12 లక్షలు, మార్బుల్ ఫ్లోరింగ్ చదరపు మీటరు రూ.37 వేల 706. కళింగ బ్లాక్‌లో మెయిన్ డోర్, గ్రిల్ కలిపి రూ.57 లక్షలు, వియత్నాం మార్బుల్ ఫ్లోరింగ్ చదరపు మీటరుకు తెల్ల మార్బుల్ రూ.79 వేలు ఖర్చు చేశారని విష్ణుకుమార్ రాజు పేర్కొన్నారు. ఈ క్రమంలో రేపు (శుక్రవారం) జీరో అవర్‌ను రద్దు చేసి దీనిపై చర్చ పెడదామని స్పీకర్ అన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణం రాజు మాట్లాడుతూ... ఈ రోజు తాను కూడా మాట్లాడుతానని... తనకు రేపు అవకాశం ఉండదని ఆయన అన్నారు. రేపు మళ్ళీ జీరో అవర్ ఉండదు కదా అన్న రఘురామ కృష్ణం రాజు వ్యాఖ్యలకు స్పీకర్ అంగీకరించారు. మళ్లీ విష్ణు కుమార్ రాజు మాట్లాడుతూ ఏమి చేయనిదానికి చంద్రబాబును 53 రోజులు జైలులో పెట్టారని, తెలుగు వాళ్ళు ప్రపంచ వ్యాప్తంగా బాధపడ్డారని అన్నారు. మరి ఇంత దుర్వినియోగం చేసిన జగన్ జీవిత కాలం జైలులో ఉంచాలి కదా అని విష్ణు కుమార్ రాజు అన్నారు. అధికార దుర్వినియోగంపై ప్రజలు తగిన బుద్ధి చెప్పారని దీనిపై వెంటనే చర్చ చేపట్టి జగన్‌ను జైల్లో పెట్టాలని విష్ణు కుమార్ రాజు అన్నారు. సుప్రీంకోర్టుకు కూడా అబద్ధం చెప్పారు : రఘురామ కృష్ణం రాజు రుషికొండపై తాను హైకోర్టుకు వెళ్లానని.. తనపై సుప్రీం కోర్టుకు కూడా అబద్ధం చెప్పారని రఘురామ కృష్ణం రాజు అన్నారు. సిఎం నివాసం కోసం అని చెబితే అది అబద్ధం అని కోర్టుకు చెప్పారన్నారు. అప్పటి వరకు టూరిజం ప్రాజెక్టు అని చెప్పి ఆ తరువాత సిఎంకు నివాసం అని చెప్పారన్నారు. అధికారుల కమిటీ వెళ్తుంటే వాళ్లకు రుషికొండ నివాసం కనిపించిందట..వెంటనే వాళ్ళు రుషికొండ సిఎం నివాసానికి పనికొస్తుందని చెప్పారన్నారు. రూ. 400 కోట్లు పెట్టీ జగన్ రాజకీయ సమాధి కట్టుకున్నారని, మనం నెగెటివ్‌లో కూడా పాజిటివ్ వెతుక్కోవాలన్నారు. ఈ ప్యాలెస్ కట్టడం వలనే జగన్ పతనం ప్రారంభమైందన్నారు. ఈ కట్టడాన్ని మంచి భవనం గా తీర్చి దిద్దాలన్నారు. అందరి మనోభావాలను తెలుసుకున్న తరు వాత దీనిపై సోమవారం ప్రత్యేక చర్చ చేపట్టాలని నిర్ణయం తీసు కుందామని స్పీకర్ అయ్యన్న పాత్రుడు అన్నారు. దీంతో రుషికొండపై చర్చ ముగిసింది.

ప్రతిపక్ష హోదా ప్రజలే ఇవ్వాలి

(మొదటిపేజీ తరువాయి)

సీఎం మాట్లాడారు. 175 నియోజకవర్గాల్లో ప్రతీ చోటా పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు ప్రణాళిక రూపొందించామని సిఎం వివరించారు.. పోర్టు ఆధారిత పరిశ్రమలు తీసుకువచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతాం అని సీఎం తెలిపారు.1995 కంటే ముందు లైసెన్స్ రాజ్ కారణంగా పెట్టుబడులు రాలేదు. ఆ తర్వాత ఆర్థిక సంస్కరణల కారణంగా ఏపీలోనూ ఐటీని ప్రోత్సహించగలిగాం. ప్రతి నలుగురు ఐటీ నిపుణుల్లో ఒకరు తెలుగువారే ఉన్నారంటే అప్పటి విధానపరమైన నిర్ణయమే కారణం అన్నారు. 2047 నాటికి భారత్ నంబర్ వన్ దేశంగా తయారైతే ఏపీ కూడా దేశంలోనే నెంబర్ 1 రాష్ట్రంగా ఉండాలనే ఈ పాలసీలు తీసుకొచ్చాం. యువతకు 20లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే మా ప్రాధాన్యత. ఈజ్ ఆఫ్ డూయింగ్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌గా విధానం మార్చుకున్నాం. ఉత్పత్తి వ్యయం తగ్గించటం, బ్రాండ్.. ఇలా అన్ని అంశాల్లోనూ దృష్టి పెట్టాం అని వివరించారు. ప్రతి కుటుంబంలోనూ ఒక పారిశ్రామికవేత్త అనే నినాదాన్ని సాధ్యం చేసి చూపుతాం. పెట్టుబడి ప్రాజెక్టులు అనుకున్న సమయానికే మొదలయ్యేలా ఓ ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశాం. రియల్ టైమ్‌లోనే అనుమతుల జారీ, సెల్ఫ్ సర్టిఫికేషన్ అంశాన్ని కూడా తీసుకురావాలని భావిస్తున్నాం. సూక్ష్మ, చిన్న మధ్యతరహా పరిశ్రమలు కూడా పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలన్నది మా లక్ష్యం. ఉత్పత్తిలో ఏపీని గ్లోబల్ డెస్టినేషన్‌గా మార్చాలన్నది మా విధానం అని సిఎం అన్నారు. ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ పాలసీని.. అన్ని రాష్ట్రాల విధానాల్ని అధ్యయనం చేసి రూపొం దించాం. ఏ విధానమైనా 2024-29 వరకూ అమల్లో ఉండేలా చర్యలు తీసుకుంటాం అన్నారు.

ఝార్ఖండ్‌లో బిజెపిదే అధికారం

(మొదటిపేజీ తరువాయి)

ఫలితాలు వెలువడిన నవంబర్ 23 రోజే సీఎం హేమంత్ సోరెన్ అండ్ కంపెనీకి వీడ్కోలు అన్నారు. ఝార్ఖండ్‌లో మలివిడత ఎన్నికల ప్రచారం సందర్భంగా దుమ్రిలో ఏర్పాటు చేసిన సభలో అమిత్ షా ప్రసంగించారు. అధికార దురాశ వల్లే ఝార్ఖండ్ ఏర్పాటును వ్యతిరేకించిన ఆర్జేడీ -కాంగ్రెస్ ఒడిలో హేమంత్ సోరెన్ కూర్చోవాల్సి వచ్చిందని మండిపడ్డారు. కశ్మీర్ భారత్‌లో అంతర్భాగమన్న అమిత్ షా.. ప్రధాని నరేంద్ర మోదీ దేశాన్ని ఉగ్రవాదం నుంచి విముక్తి చేశారన్నారు. ఝార్ఖండ్‌లో చొరబాట్లను హేమంత్ సర్కార్ ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. తాము అధికారంలోకి వస్తే చొరబాటుదారులను బహిష్కరిస్తామన్నారు. అనేక పరిశ్రమలు నెలకొల్పి.. ఒక్క యువకుడు కూడా వలస వెళ్లకుండా చూస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. హేమంత్ సోరెన్ గతంలో నిరుద్యోగ భృతి ఇస్తామన్న హామీని సైతం నెరవేర్చలేదన్నారు. భాజపా అధికారంలోకి వస్తే.. యువతకు

నెలకు రూ.2వేలు నిరుద్యోగ భృతి కల్పించడంతో పాటు 2లక్షలకు పైగా ఖాళీ ఉద్యోగాలను పారదర్శకంగా భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు.

గీతజయంతి పురస్కరించుకొని జ్ఞానయోగం పోటీలు

నాదెండ్ల,నవంబర్ 14 (ఆంధ్రపత్రిక): తిరుమల తిరుపతి దేవస్థానంలో హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి గుంటూరు శాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే భగవద్గీత శ్లోక, కంఠస్థ పట్టణ పోటీలకు, పల్నాడు జిల్లాకు ఈ సంవత్సరం ఆరవ అధ్యాయం ఆత్మ సమయం, యోగం(ధ్యాన యోగం) నుండి పోటీలు నిర్వహిస్తున్నట్లు, అదేవిధంగా సంపూర్ణ భగవద్గీత చేసిన వారికి కూడా నిర్వహిస్తున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానంలో హిందూ ధర్మ ప్రచార పరిషత్ వారి ఆధ్వర్యంలో కుసుమహర్నాథ్ మందిరం నందు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా సమన్వయకర్త తమ్ముడు మాట్లాడుతూ 6,7 తరగతులకు ఒక విభాగంగా,8,9 తరగతులకు ఒక విభాగంగా, ఆరవ అధ్యాయం ఆత్మ సంయ మ పోటీలు నిర్వహిస్తారన్నారు. అదేవిధంగా సంపూర్ణంగా భగవద్గీత శ్లోకాలు కంఠస్థం చేసిన వారికి 18 సంవత్సరాలలోపు వారికి ఒక విభాగంగా, 10 సంవత్సరాలు వయసు పైబడిన వారికి మరొక విభాగంగా పోటీలు నిర్వహించబడతాయన్నారు. నాలుగు విభాగాలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు నగదు రూపంలో అందజేయడం జరుగుతుం దన్నారు. నరసరావుపేట శ్రీ కుసుమ హరినాథ్ మందిరంలో 8-12-24 ఆదివారం ఉదయం 10 గంటల నుండి ఈ పోటీలో నిర్వహించబడతాయి అన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాఠశాల యాజమా న్యాలు ఎందుకు సహకరించగలరని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.ఈ పోటీలు నిర్వహించే తేదీలు,మరియు వేదిక పది రోజులు ముందుగానే ప్రకటిస్తా_మన్నారు. పూర్తి వివరముల కొరకు 9989023329 ఫోన్ నెంబర్ కు తెలియజేయాలని కోరారు.

నేటి బాలలే రేపటి బావి భారత పౌరులు

నాదెండ్ల,నవంబర్ 14 (ఆంధ్రపత్రిక): నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని మండలంలోని సాతులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరావు అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం బాలల దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ప్రతి బాలుడు, బాలిక చిన్న వయసు నుండి పట్టుదలతో విద్యలో రాణించి, ఉన్నత స్థాయికి ఎదిగి నేటి బాలలే రేపటి భావి భారత పౌరులే అనే నినాదంతో ముందుకు సాగాలి అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడా పోటీలు నిర్వహించి అందులో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. మండలంలోని అన్ని పాఠశాలలో బాలల దినోత్సవం ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో 14 మంది విద్యార్థులకు గాయాలు

నాదెండ్ల,నవంబర్ 14 (ఆంధ్రపత్రిక): రోడ్డు ప్రమాదంలో 14 మంది ఒక ప్రైవేట్ పాఠశాల చెందిన విద్యార్థులు 14 మంది గాయపడ్డ సంఘటన గుంటూరు,కర్నూలు జాతీయ రహదారిపై మండలంలోని సాతులూరు గ్రామం వద్ద గురువారం చోటుచేసుకుంది. నాదెండ్ల పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం నరసరావుపేట ప్రైవేట్ స్కూలుకు చెందిన బస్సు, స్కూలు ముగిసిన తర్వాత విద్యార్థులను సాతులూరు పునుగుపాడు గ్రామాల్లో వదిలిపెట్టేందుకు బస్సు నరసరావుపేట నుంచి బయలుదేరింది. సాతులూరులో కొంతమంది విద్యార్థులను దింపి ఫిరంగిపురం మండలం పొనుగుపాడు గ్రామంలో మరి కొంతమంది విద్యార్థులు దించేందుకు సాతులూరు నుండి పొనుగుపాడు వెళుతుండగా సాతులూరు రైస్ మిల్లు సమీపంలో నరసరావుపేట డిపోకు చెందిన ఎక్స్‌ప్రెస్ బస్సు గుంటూరు నుండి ప్రయాణికులతో నరసరావుపేట వస్తూ వేగంగా వచ్చి పాఠశాల బస్సును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో రెండు బస్సులు బలంగా ఢీకొనడంతో బస్సులకి నష్టం వాటిలింది. ఈ ప్రమాదంలో 14 మంది విద్యార్థులు స్వల్ప గాయాలు కాగా, స్కూల్ బస్ డ్రైవర్ కు కాలు విరిగింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని గాయపడ్డ వారిని ప్రైవేటు వాహనాల్లో చికిత్స కొరకు నరసరావుపేట వైద్యశాలకు తరలించి, ట్రాఫిక్ కి అడ్డంగా నిలిచిన బస్సులను ప్రక్కల ఎంతో పక్కకు తొలగించి పోలీసులు ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు. ఈ ప్రమాదంతో గుంటూరు, కర్నూల్ రహదారిపై భారీ సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి.

విభజన హామీలను నెరవేర్చరా..?

(మొదటిపేజీ తరువాయి)

మన్మోహన్ సింగ్ ప్రభుత్వం హామీ కూడా ఇచ్చింది. అయితే విభజన హామీలన్నీ గాలికి పోయాయి.ఈ క్రమంలో ఇప్పుడు నియోజకవర్గాల పునర్విభజన కమిషన్ విభ జన చట్టాన్ని పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉన్నది. నియోజకవర్గాల పునర్విభజన సమగ్రంగా జరగాలంటే జనాభాతో పాటు అభివృద్ధి సూచికలు, ప్రాంతాల సరిహద్దులను కూడా తప్ప నిసరిగా పరిగణనలోకి తీసుకోవాలి. నియోజక వర్గాల పునర్విభజన చేస్తే అన్ని ప్రాంతాలు, వర్గాల అభిప్రాయాలు తీసుకుంటే మంచిది. అయితే జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయిస్తే తమకు అన్యాయం జరుగుతుందని దక్షిణాది రాష్ట్రాలు గగ్గోలు పెడుతున్నాయి. 1973లో వివిధ రాష్ట్రాలకు ఏ నిష్పత్తి ప్రకారం సీట్లను కేటాయించారో ఆ విధంగానే ఇప్పుడు కూడా అలాంటి నియమాలు, నిబంధనలను పాటించాలని కోరుకుంటున్నాయి. ఒకవేళ లోక్‌సభ సీట్లు పెంచాల్సివచ్చినా అదే నిష్పత్తితో అన్ని రాష్ట్రాలకు సమంగా వర్తింప చేయాలని కూడా అంటున్నాయి. జనగణన పూర్తయిన వెంటనే నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను చేపట్టాలి. లోక్‌సభ, శాసనసభల సీట్లకు సంబంధించి గ్రామీణ, నగర ప్రాంతాలను దృష్టిలో పెట్టుకోవాలి. నియోజకవర్గాల పునర్విభజన జరిగి, అందరికీ సమాన ప్రాతినిధ్యం కల్పించాలని సూచిస్తున్నాయి. అందుకు అనుగుణంగా ఇప్పటి నుంచే కేంద్రంలోని మోదీ సర్కార్ జాతీయ, ప్రాంతీయ పార్టీలతో సమాలోచనలు జరిపి వారి అభిప్రాయాలు కూడా తీసుకుంటే మంచిది. 1951 జనగణన లెక్కల ఆధారంగా మొదటిసారి డీలిమిటేషన్ పక్రియ జరిగింది. దేశంలో ఎన్నికల వ్యవస్థకు స్పష్టమైన రూపం తీసుకొచ్చేందుకుగాను మొదటి విడత కసరత్తు జరిగింది. ఆ తర్వాత 1961 జనగణన లెక్కల ఆధారంగా రెండోసారి డీలిమిటేషన్ పక్రియ జరిగింది. తద్వారా స్వాతంత్ర్యానంతరం మొదటి దశాబ్దంలో పెరిగిన జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాలకు మరింత కచ్చితమైన రూపం తీసుకొచ్చారు. రెండో విడత నియోజకవర్గాల పునర్విభజన ద్వారా లోక్‌సభ స్థానాలను 494 నుంచి 522కు పెంచారు. అలాగే దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల శాసనసభల స్థానాలను 3,771గా నిర్ణయించారు. ఆ తర్వాత 1971 జనగణన ఆధారంగా 1973లో మూడో విడత నియోజకవర్గాల పునర్విభజన చేపట్టారు. ఈసారి లోక్‌సభ స్థానాలను 522 నుంచి 543కి పెంచి, అసెంబ్లీల స్థానాలను 3771 నుంచి 3,997గా ఖరారు చేశారు. అంతేకాకుండా 2001 వరకు లోక్‌సభ స్థానాలను యథాతథంగా ఉంచాలని 42వ రాజ్యాంగ సవరణ ద్వారా చేశారు. మళ్లీ మూడు దశాబ్దాల తర్వాత 2001 జనాభా లెక్కల ఆధారంగా 2002 డీలిమిటేషన్ చట్టాన్ని తీసుకొచ్చారు. కానీ, లోక్‌సభ స్థానాల సరిహద్దులను మాత్రమే మార్చి, సీట్ల సంఖ్యను మాత్రం యథాతథంగా కొనసాగించారు. అంతేకాదు, 2026 వరకు డీలిమిటేషన్ పక్రియ చేపట్టకూడదని కూడా నిర్ణయించారు. కొత్త రాష్ట్రాలు ఏర్పడినందున అసెంబ్లీ స్థానాలను మాత్రం 4,123కి పెంచారు. అలాగే 1971 జనగణన ఆధారంగా చేపట్టిన పునర్విభజనతో నిర్ణయించిన లోక్‌సభ సీట్ల సంఖ్య 2026 తర్వాత మొదటిసారి జరిగే జనగణన వరకు యథాతథంగా ఉండాలని 84వ రాజ్యాంగ సవరణ ద్వారా నిర్ణయించారు. ఇప్పుడు జనాభా ఆధారంగా లోక్‌సభ సీట్లు పెంచితే దక్షిణాది రాష్ట్రాల్లో తక్కువ సంఖ్యలో, ఉత్తరాది రాష్ట్రాల్లో ఎక్కువ సంఖ్యలో సీట్లు పెరిగే అవకాశం ఉన్నది. 2026లో జరిగే నియోజకవర్గాల పునర్విభజనలో ఈ అంశం వివాదాస్పదంగా మారే సూచనలూ కన్పిస్తున్నాయి. ఇప్పటికే దక్షిణాది రాష్ట్రాలకు చెందిన అనేక మంది రాజకీయ నాయకులు ఈ అంశంపై గళమెత్తుతున్నారు. 1973లో జరిగిన పునర్విభజన తరహాలోనే రాష్ట్రాలకు లోక్‌సభ సీట్ల సంఖ్యను కేటాయించాలని వారు వాదిస్తున్నారు.





- డిప్యూటి స్పీకర్‌గా రఘురామ బాధ్యతలు
- స్పీకర్ స్థానంలో కూర్చోబెట్టిన అయ్యన్న, బాబు, పవన్
- నాటునాటు ఎంత పాపులరో... రఘురామ రచ్చబండ అంతపాపులర్
- ఎంపిగా ఉన్న రఘురామను కస్టోడియల్ టార్చర్ పెట్టి హింసించారు.
- ఆనాటి ప్రభుత్వ తీరును వివరించిన సిఎం చంద్రబాబు
- మిమ్ములను రాకుండా చేసిన వారే.. సభకు రాకుండా పోయారన్న పవన్..



శృంగేరి శారద పీఠం ఉత్తరాధికారిని కలిసిన
టీటీడీ చైర్మన్

తిరుమల, నవంబర్ 14 (ఆంధ్రపత్రిక):శృంగేరి శారద పీఠం ఉత్తరాధికారి శ్రీ విదు శేఖర భారతి తీర్థ స్వామీజీని టీటీడీ చైర్మన్ బి.ఆర్.నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. తిరుమలలోని శృంగేరి శారద పీఠానికి చైర్మన్ దంపతులు గురువారం విచ్చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ దంపతులకు స్వామీజీ ఆశీర్వచనం అందించారు. అనంతరం సనాతన ధర్మవ్యాప్తి విస్తృతం చేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై చైర్మన్ స్వామీజీతో చర్చించారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న విజయవాడ పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు

బాలల దినోత్సవాన్ని జరుపుకున్న విజయవాడలోని ఓ పాఠశాలలో విద్యార్థులు

ఆంధ్రపత్రిక ఫొటోలు: సిహెచ్.విజయభాస్కర్

యువ శాసనసభ్యులకు
రఘురామకృష్ణరాజు ఆదర్శం

భయం అనేది ఆర్‌ఆర్‌ఆర్ బయోడేటాలో లేదు
సభలో మంచి డిబేట్ జరిగేందుకు ఆర్‌ఆర్‌ఆర్ సహకారం ఉండాలి
డిప్యూటీ స్పీకర్‌గా ఎన్నికైన రఘురామకు అభినందనలు తెలిపిన మంత్రి లోకేష్..

మంగళగిరి నవంబర్ 14 (ఆంధ్రపత్రిక):డిప్యూటీ స్పీకర్‌గా రఘురామకృష్ణరాజు ఎన్నిక కావడం చాలా సంతోషంగా ఉందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. డిప్యూటీ స్పీకర్‌గా బాధ్యతలు చేపట్టిన ఆర్‌ఆర్‌ఆర్‌కు మంత్రి అభినందలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు ట్రిపుల్ ఆర్ సినిమా గురించి, మీ గురించి చెప్పారు. నాకు ఆర్‌ఆర్‌ఆర్ అంటే రియల్, రెస్పాన్సిబుల్, రెబలియస్. రియల్ అని ఎందుకు అన్నానంటే మీ మనసులో ఏముంటే అది చెబుతారు. భోళా శంకరుడు. తప్పు తప్పని చెబుతారు. కరెక్ట్ అయితే కరెక్ట్ అని చెబుతారు. గత ప్రభుత్వం చేసే తప్పుల్ని ముందే గ్రహించారు. కేంద్రంలో గత ప్రభుత్వంపై పోరాడి.. ఏపీ ఇప్పటికే అప్పుల్లో కూరుకుపోయిందని, ఇక అప్పులు ఇస్తే రాష్ట్రం ఇబ్బందులు పడుతు ఒదని ఆనాడు పోరాడిన వ్యక్తి మీరు. ఉండి ఎమ్మెల్యే అయినప్పటి నుంచి నేను చూస్తున్నా.. సొంత నిధులు, సీఎస్‌ఆర్ నిధులు తీసుకు వచ్చి పార్కులు అభివృద్ధి చేయడం, ప్రభుత్వ పాఠశాలలకు మరమ్మ తులు చేయడం గర్వకారణం. యువ శాసనసభ్యులకు ఆదర్శంగా

ఉన్నారు. ఇక రెబలియస్‌కు వస్తే ఎంత చెప్పినా తక్కువే. రచ్చబండ దగ్గర నుంచి మొదలైంది. మీ రెబలియస్ నేచర్. నిర్మొహమాటంగా గత ప్రభుత్వం చేసిన తప్పులు గురించి ఆనాడు చెప్పారు. అది పట్టుకుని మీపై కేసు బనాయించి, అర్ధరాత్రి అమరావతి తీసుకు వచ్చి, ఆ రోజు ఏకంగా మీపై కస్టోడియల్ టార్చర్ కు పాల్పడ్డారు. ఏపీ ప్రజలతో పాటు ప్రతి భారతీయుడు దీనిని చూశారు. టీవీలో స్క్రోలింగ్ వస్తే నేనైతే నమ్మలేదు. ఒక ఎంపీని కస్టోడియల్ టార్చర్ చేస్తారా, చరిత్రలో ఎప్పుడూ ఇది జరగదు, తొందరపడి స్క్రోలింగ్ వచ్చిందేమో అనుకున్నా. ఆనాడు మీ ఫోటోలు వాట్సాప్‌లో వచ్చాయి. దెబ్బతిన్న మీ కాళ్లను చూశాం. చాలా బాధేసింది. సొంత పార్టీ ఎంపీని ఈ విధంగా టార్చర్ చేస్తారా అని ఆశ్చర్యపోయా. కానీ ఆ రోజు నుంచి కలిసికట్టుగా పోరాడాలని, గత ప్రభుత్వాన్ని వదిలిపెట్టకూడదని ఆ రోజు నుంచి యుద్ధం ప్రారంభించాం. చంద్రబాబు గారిని అరెస్ట్ చేసినప్పుడు నాకు అండగా నిలబడ్డారు. ఢిల్లీలో న్యాయపోరాటం చేస్తుంటే మీరు, గల్లా జయదేవ్, కనక మేడల రవీంద్ర గారు అందరం కూర్చొని చర్చించేవాళ్లం. మీకున్న అనుభవాలను పంచుకున్నాం. భయం అనేది ఆర్‌ఆర్‌ఆర్ బయో డేటాలో లేదు. కస్టోడియల్ టార్చర్ అనుభవించిన వారు ఇక్కడ ఎవరూ లేరు. కేసులు పెట్టారు, నాపై రాళ్లదాడి చేశారు, సోడా బాటి ల్స్ విసిరారు, నాపైనా ఎస్సీ, ఎస్టీ కేసు, అటెమ్ట్ మర్డర్ కేసు పెట్టా రు. అయితే ఏనాడూ కస్టోడియల్ టార్చర్ గురించి ఆలోచించలేదు. అలాంటిది మీరు ఆనాడు ఇబ్బందిపడ్డారు. మీరు ఎప్పుడూ భయపడ లేదు. ఇది యువ ఎమ్మెల్యేలకు ఒక ఆదర్శం. ఐటీ శాఖ మంత్రిగా పక్క రాష్ట్రాల్లో శాసనసభలను చూశా. అక్కడ పెద్దఎత్తున డిజిటైజేష న్ చేశారు. మన సభలో కాగితాలు ఇంకా కనిపిస్తున్నాయి. ట్రైనింగ్ క్లాస్‌లు ఏర్పాటుచేయాలి. డిబేట్, బిల్లు ప్రవేశపెడితే చర్చ, సవరణలు, ఓటింగ్ జరగాలని బలంగా నమ్మే వ్యక్తిని. దానికి మీ డైరెక్షన్ ఉంటుందని కోరుకుంటున్నాను. మిమ్మల్ని అక్కడ కూర్చోబెట్టారు అంటే మీ నోరు కట్టేశారనే బాధ ఉంది. అధ్యక్ష అని మిమ్మలి పిలిచే అవకాశం ఇచ్చిన చంద్రబాబునాయుడుకి, పవన న్నకి, బీజేపీ నేతలకు హృదయపూర్వక ధన్యవాదాలు. తెలియ జేస్తున్నాను అని అన్నారు.

మయూర ధ్వజుని ఆత్మార్పణ త్యాగ ఫలితమే
ధ్వజస్తంభం

ఆధ్యాత్మిక సేవకులు ఎస్.ఎస్.ఆర్ ఆంజనేయులు

హైదరాబాదు, నవంబర్ 14 (ఆంధ్రపత్రిక): భక్తి భావంతో కార్తీక మాసంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొని పునీతులు కావాలని, దాన ధర్మాలు, పేదలకు అన్నదానం, రోగులకు సహాయం, వస్త్రదానం తదితర కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని ఆధ్యాత్మిక సేవకులు ఎస్.ఎస్.ఆర్.ఆంజనేయులు భక్తులకు పిలుపునిచ్చారు. గురువారం వైకుంఠ చతుర్దశి సందర్భంగా హైదరాబాదు నగరంలోని నిజాంపేట్ శ్రీ భ్రమరాంబా సమేత మల్లిఖార్జున స్వామి వారి ఆలయంలో ఆకాశ దీపం కార్యక్రమంలో ఎస్.ఎస్.ఆర్. శ్రీమతి జానకీ లక్ష్మి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయ ధర్మకర్తలు, పాలక వర్గం సభ్యులు, భక్త

ఆకాశ దీపం కార్యక్రమంలో పాల్గొన్న ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు, జానకీ లక్ష్మి దంపతులు.

బృందం ఎస్.ఎస్.ఆర్.ను శాలువా కప్పి సత్కరించారు. కార్తీక మాసం విశిష్టతను గురించి ఆయన వివరించారు. మయూర ధ్వజుని ఆత్మార్పణ, త్యాగ ఫలితంగా ధ్వజ స్తంభంగా మారి భక్తులకు, భగవంతునికి అనుసంధాన కర్తగా వున్నారని, కార్తీక మాసంలో ధ్వజస్తంభం దర్శించడానికి దేవతలు దివి నుండి భువికి వస్తారని చెప్పారు. "మయూర ద్వజుడు, ఆయన కుమారుడు తామ్ర ధ్వజుని ఇతి వృత్తం గురించి భక్తులకు వివరించారు. దేవుని కంటే ముందుగా ధ్వజస్తంభాన్ని దర్శించు కోవాలని ఎస్.ఎస్.ఆర్. పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధరమల్లె గౌతమ్ కుమార్ శర్మ, రాజేశ్వర్ స్వామి, గోవిందరాజులు వాసుదేవాచార్యులు, శంకర మల్లిఖార్జున శర్మ, వాకాడ శ్రీరామ్ కుమార్, శివ ప్రసాద్, కొప్పిశెట్టి సూర్యనారాయణ, నడకుర్తి సత్యనారాయణ, బొడ్ల మహేష్, మహిళలు గుత్తికొండ లక్ష్మి, కుసుమ, సరిత, వాకాడ అరుణ, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక సేవకులు ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు, జానకీ లక్ష్మి దంపతులను శాలువాతో సత్కరించిన నిజాంపేట్ శ్రీ భ్రమరాంబా సమేత మల్లిఖార్జున స్వామి ఆలయ ధర్మకర్తలు ఏనుగుల కృష్ణా రెడ్డి, నరసింహారెడ్డి తదితరులు.

బాలల దినోత్సవంలో భాగంగా జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి...

విద్యుత్ ఛార్జీల పెంపునకు వ్యతిరేకంగా విజయవాడ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టిన సీపీఐ(ఎం) కార్యకర్తలు..

Printed and Published by KANCHARLA RAMAIAH behalf of Nageswara Rao Estates Private Limited, Printed at jagati publication Limited. Sakshi Press, Survey No 86/10, Madhurawada village, MCV Limits, Visakhapatnam - 530041, (AP), Published at D.No50-39-5/A, NORTH EXTENSION LAYOUT, NEAR STATE BANK OF HYDERABAD, SEETAMMADHARA, VISAKHAPATNAM-530013 Editor:KANCHARLA RAMAIAH.Excutive editor V.VIJAYALAKSHMI. RNI NO.10721/65 CELL 9849998069, Email:andhrapatrikadaily@gmail.com